పాలకుల శీత కన్ను

- కబ్జా కోరల్లో పీలేరు పాలశీతలం
- పాడి రైతుల కోసం 1985లోనే స్థాపన
- అప్పట్లో పోటాపోటీగా సాగినపాల కేంద్రం
- అభివృద్ధి పథంలో ఉన్న పాలకేంద్రం కనుమరుగు
- 25 ఏళ్లుగా పట్టించుకునేవారేరి?
- పాలశీతల కేంద్రానికి పూర్వ వైభవం తీసుకురావాలి
- పాడి రైతులకు మహర్దశ, ప్రభుత్వానికి ఆదాయం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలంలో ఎక్కువ శాతం గ్రామీణ ప్రాంతాలున్నాయి. ఇందులో అధికంగా పాడి రైతులు పాలవ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నారు. దీంతో అప్పట్లోనే ప్రభుత్వం గుర్తించి పీలేరుకు అనువైన ప్రదేశంగా ఎన్నుకొని పాడి రైతుల శ్రేయస్సు కోసం జనవరి 27, 1985వ తేదీన అప్పటి చిత్తూరు జిల్లా కలెక్టర్ శ్రీనివాసమూర్తి, మిల్క్ క్లీనింగ్ సెంటర్‌ను అప్పటి జనరల్ మేనేజర్ చంద్ర రెడ్డితో కలిసి పాలశీతల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పాడి రైతులకు ఎంతో అనుకూలంగా మారింది. రోజువారి పాల ఉత్పత్తులు పంపిణీ చేసేవారు. పైగా పవిత్రమైనటువంటి తిరుమల-తిరుపతి దేవస్థానానికి కూడా ఈ పాలశీతల కేంద్రం నుంచే స్వచ్ఛమైన పాలను కూడా తీసుకెళ్లేవారు. పీలేరులోని పాడి రైతులే కాకుండా కలికిరి అప్పటి వాయల్పాడు, సదుం, రేగళ్ళు, గ్రామీణ ప్రాంత పాడి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. కడప, తిరుపతి, చిత్తూరులకు కూడా ఇక్కడ నుంచే పాలను ఉత్పత్తి చేసి పంపిణీ చేసేవారు. ..మిగతా 2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం, 29 సెప్టెంబర్ 2025 — 8 పేజీలు

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: కమలాపురం మండలంలోని పెద్ద చెప్పలి గ్రామంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. నూతనంగా ఒక్క కమలాపురం మండలంలోనే 400కు పైగా స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు కాగా అందులో పెద్ద చెప్పలి గ్రామానికి 19వచ్చాయని వివరించారు. ఈ కార్డుల ..మిగతా 2లో

తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధి

- కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలోని పాత బస్టాండ్ వద్ద షామిరియా బ్రిడ్జ్ మరియు లా కాలేజ్ బ్రిడ్జ్ నిర్మాణ పనుల కోసం ఆదివారం నగరంలోని గుర్రాల గడ్డ జువైనల్ హోమ్ వద్ద శిలాఫలక ఆవిష్కరణ, భూమిపూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరం మరింత అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ ఉండాలన్నారు. ..మిగతా 2లో

బతుకు భారం

- బిడ్డలే మోయలేని భారం
- ప్రభుత్వం అంతంత సహాయం

జీవన పోరాటం

విశాలాంధ్ర-రామసముద్రం: బిడ్డలు పుట్టి ప్రయోజకులై తమకు కొండంత అండగా ఆసరాగా ఉంటారనుకున్న తల్లిదండ్రులకు బ్రతుకు భారమైపోయింది దీంతో జీవన పోరాటం చేయలేని పరిస్థితి ఏర్పడింది బిడ్డలు మోయలేని భారంగా మారారు ప్రభుత్వం పింఛను రూపంలో అంతంత మాత్రమే సహాయం చేస్తోంది. మండలంలోని మూగవాడి పంచాయతీ ఎం.గొల్లపల్లి గ్రామానికి చెందిన రామాంజులు ఆదిలక్ష్మిలకు వెంకేశ్వర్ వరప్రసాద్ ఇద్దరు పిల్లలు పెద్ద కుమారుడు ఆరవ తరగతి కుదురు చిమనపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్లో చదివాడు చిన్న కుమారుడు. గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదివాడు ఇద్దరు పిల్లలు ఏడాది తేడాతో పాఠశాలల్లో చదువుతుండగా ఇద్దరికీ మాయదారి రోగం వచ్చింది. ..మిగతా 2లో

కలకాలం బతుకమ్మా

- వైకోడూరులో ఘనంగా వేడుకలు

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: పూలతో దైవాన్ని అర్చించడం తెలిసిందే.. కాని పూలనే అందంగా పేర్చి దైవ స్వరూపంగా పూజించడమే బతుకమ్మ వేడుకలో ప్రత్యేకత. బతుకమ్మ అంటేనే పూలు, పాటలు, పడతులు, ప్రకృతిలో పూలు, స్త్రీలది ప్రత్యేక స్థానం. ఈ పండగ ఈ రెండింటి ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తుంది. పూల రూపంలో సమస్త ప్రకృతిని ..మిగతా 2లో

మదనపల్లె జిల్లా హామీ ఏమైంది?

- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లను ప్రశ్నించిన జిల్లా సాధన సమితి
- మలిదశ ఆందోళనకు పిలుపు
- 5న నాలుగు నియోజకవర్గాల్లో ఉద్యమ సన్నాహక సమావేశాలు

విశాలాంధ్ర-మదనపల్లి: తమ ప్రభుత్వం అధికారంలోకి వొచ్చిన మొదటి ఆరు నెలల్లోనే, మదనపల్లె జిల్లా ఏర్పాటు చేసి, ప్రజల ఆకాంక్షలు ..మిగతా 2లో

భావి భారత నిర్మాణంలో విద్యార్థులే కీలకం

- ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: భావి భారత నిర్మాణంలో విద్యార్థులే కీలకమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణములో మహాత్మా గాంధీ కూడలి వద్ద యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పీస్ మార్చ్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో శాంతి సౌభ్రాతృత్వం సమానత్వం సహజీవన విలువలు మరింత బలపడేలా యువత ముందుకు రావాలన్నారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల బాధ్యత భావాన్ని పెంపొందించడమే కాకుండా సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. విద్యార్థులలో శాంతి అహింసా గాంధేయ వంటి విలువలను నాటడం మనందరి బాధ్యత అన్నారు. ఈ దేశ భవిష్యత్తు విద్యార్థుల భుజాలపై ఆధారపడి ఉందన్నారు. కేవలం చదువులోనే కాకుండా సామాజిక బాధ్యతలలో కూడా చురుగ్గా పాల్గొనాలన్నారు. శాంతి ఐకమత్యం ..మిగతా 2లో

మూఢనమ్మకం వర్సెస్ వైజ్ఞానికం

- 5జీ జనరేషన్‌లోను మారని పద్ధతులు
- శాస్త్రీయ ఆధారాలే ముఖ్యమంటున్న నిపుణులు



5జీ జనరేషన్ కాలం స్పీడుగా దూసుకెళ్తున్నప్పటికి జనంలో మూఢనమ్మకాలపై విశ్వాసం మాత్రం తగ్గడం లేదు. మంత్రాలు, తాంత్రిక పూజల్ని నమ్మే వాళ్లు ప్రపంచ వ్యాప్తంగా ఇంకా పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. తాజాగా జరిపిన ఓ రీసెర్చ్లో నమ్మలేని నిజాలు బయటపడ్డాయి. సైటిఫిక్ డెవలప్మెంట్ ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికి ప్రజల్లో మూఢనమ్మకాలు, తాంత్రికపూజలు, మంత్రాలను విశ్వసించే వారే ఎక్కువగా ఉన్న పరిశోధనలు విషయాన్ని బహిర్గతం చేస్తున్నాయి. మంత్రాలు, తంత్రాలు లేవంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నప్పటికి ఇంకా వాటిని నమ్మే వాళ్లే ఎక్కువగా ఉన్నారని తేలింది.

- విశాలాంధ్ర-పులివెందుల

మనిషి ఈ భూమిపై అడుగుపెట్టిన నాటి నుంచి అతని జీవన విధానం అనేక మార్పులు చవిచూ సింది. జ్ఞానం పరిమితంగా ఉన్న కాలంలో, ప్రకృతిని అర్థం చేసుకునే శక్తి తక్కువగా ఉండేది. అప్పుడు పుట్టిన భయం, తెలియని విషయాలపై అనుమానం, సమస్యలకు తక్షణ పరిష్కారం కావాలనే ఆతృత ఇవన్నీ కలిసి మూఢనమ్మకాలకు మార్గం సుగమం చేశాయి. ..మిగతా 2లో

మూఢనమ్మకాల వల్ల కలిగే దుష్పరిణామాలు

ఆరోగ్య సమస్యలకు సరైన చికిత్స అందకపోవడం. భయాలు, అనుమానాలు పెరిగి మానసిక ఒత్తిడి పెరగడం. శాస్త్రీయ ఆలోచన దెబ్బతిని సామాజిక వెనుకబాటు ఏర్పడడం జరుగుతుంది.

మార్గం

మనం తెలుసుకోవలసింది ఏమిటంటే, విజ్ఞానం అనేది మనిషికి వెలుగు చూపే దీపం. శాస్త్రీయ ఆధారమున్న విషయాలను నమ్మి అమలు చేయడం ద్వారా సమాజం ముందుకు సాగుతుంది. మూఢనమ్మకాలు మనల్ని వెనక్కి లాగుతాయి. కాబట్టి కొత్త తరాలకు శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేయడం అత్యవసరం.

మూఢనమ్మకాలు చీకటి వలె మనసును కమ్మేస్తాయి. విజ్ఞానం మాత్రమే ఆ చీకటిని పారద్రోలగల సూర్యుడు. కాబట్టి మనం నమ్మకాలు కాదు, నిజాలనుబీ అపోహలు కాదు,ఆధారాలనుబీ మూఢవిశ్వాసాలు కాదు, శాస్త్రీయ ఆలోచనలనే ఆదర్శంగా తీసుకోవాలి. కాగా కర్నాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో మూఢనమ్మ కాల వ్యతిరేక చట్టం అమలవుతోంది. ఇదే తరహాలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం అమలు చేస్తే ఫలితం ఉంటుందని నిపులు అభిప్రాయపడుతున్నారు.

భావి భారత నిర్మాణంలో విద్యార్థులే కీలకం

మొదటి పేజీ తరువాయి

సహనం అనే విలువలను ఆచరణలో పెట్టినప్పుడే సుస్థిరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూఎస్ఓ సెక్రటరీ జనరల్ మీనా జైన్, జాతీయ కౌన్సిల్ సభ్యులు దాసరి భాను ప్రకాష్ లు వారి సందేశాన్ని ప్రసంగంలో వివరించారు. ఈ సందర్భంగా గాంధీ కోడలి నుండి ప్రారంభమైన పీస్ మార్చ్ ప్రధాన వీధుల గుండా సాగింది. ఈ మార్చ్‌లో శాంతి సందేశాన్ని ప్రజలకు చేరవేశారు.

మూఢనమ్మకాలు వర్సెస్ వైజ్ఞానికం

మొదటి పేజీ తరువాయి

పంచాంగాలు, ఆకు పసరు వైద్యాలు, మంత్రాలు, తంత్రాలు ఇలా ఎన్నో పద్ధతు లను జీవన విధానంలో భాగంగా తీసుకున్నారు. గ్రామీణులలో ముఖ్యంగా రోగాల చికిత్సకు వైద్య సదుపాయాలు అందుబాటులో లేని రోజులలో ఆకుపసరు వైద్యాలే ఒక ప్రత్యామ్నాయం అయ్యాయి. కొన్ని సందర్భాలలో ఔషధ గుణాలున్న పత్రాలు, వేరు, వనమూలికలు నిజంగానే ఉపయోగకరమ య్యాయి. కాని అనేక సందర్భాలలో శాస్త్రీయ ఆధారం లేని పద్ధతులు మూఢనమ్మకాలుగా మారి ప్రజలను తప్పుదోవ పట్టించాయి. కాలగమనంలో విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందింది. ఆధునిక వైద్యశాస్త్రం, పరిశోధనలు, విజ్ఞాన ఆధారిత సమాధానాలు మనుషుల జీవితాలను మార్చేశాయి. ఈ క్రమంలో అనేక మూఢనమ్మకాలు క్రమంగా కనుమరుగయ్యాయి. అయినప్పటికీ ఇంకా కొంతమం ది పాత నమ్మకాలకే పట్టుబడుతూ ఉంటారు. ఇది సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారుతుంది.

ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న మృత్యుంజయ రావు

విశాలాంధ్ర-కడప వైవీయూ: యోగి వేమన విశ్వ విద్యాలయం లలిత కళా విభాగం అధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావుకి రాష్ట్ర టూరిజం (ఎక్సలెన్స్ ఇన్ రైటింగ్) అవార్డు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. ప్రపంచ పర్యాటక రంగ దినోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీ రాత్రి విజయవాడ, తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన అవార్డ్ ఫంక్షన్ పురస్కారాన్ని స్వీకరించి ప్రశంసలందుకున్నారు. ఈ సందర్భంగా కోట మృత్యుంజయరావు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

కృష్ణమూర్తి అలంకరణలో కన్యకా పరమేశ్వరి

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలోని వై శ్యాబజారులో దసరా ఉత్సవాలలో భాగం గా దేవి శరన్నవరాత్రి అలంకారణ ఉత్సవా లలో భాగంగా ఏడవ రోజు కృష్ణమూర్తి అలంకరణలో కన్యకా పరమేశ్వరి దేవి అ లంకరణను అంగరంగ వైభవంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజ లు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు అందుకున్నారు. ముఖ్యంగా వైశ్యులకి ఇల వేల్ప దేవత కావడంతో ఎంతో అపూర్వకం గా ఇష్ట దైవానికి ప్రతిరోజు ప్రత్యేక అలం కరణ పూజలు నిర్వహించుకుంటూ భక్తు లందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చైతన్య

మొదటి పేజీ తరువాయి

ద్వారా రేషన్ తీసుకున్న, తీసుకోని వివరాలు స్పష్టంగా తెలుస్తాయని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం చైతన్య 65 సంవత్సరాల వృద్ధుల ఇళ్లకు వెళ్లి బియ్యం, చక్కెర అందజేశారు. ఇళ్ల వద్దకే నిత్యావసర సరుకులు చేర్చేలా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వృద్ధులు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలన బాగుంది అంటూ వృద్ధులు ఎమ్మెల్యే చైతన్యకు చెప్పడం కనిపించింది. తదనంతరం చైతన్య ఆర్యవైశ్యుల ఆహ్వానం మేరకు అమ్మవారిశాలకు వెళ్లి దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ శివరామకృష్ణారెడ్డితో పాటు ఎంపీడీవో, ఇతర అధికారులు, సచివాలయ సిబ్బంది, శ్రేణులు పాల్గొన్నారు.

బతుకు భారం.. జీవన పోరాటం

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం పెద్ద కుమారుడికి 17 సంవత్సరాలు చిన్న కుమారుడి 16 సంవత్సరాలు వయస్సు ఎంతో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారనుకున్న తమ బిడ్డలకు ఇలాంటి మాయదారి రోగం రావడంతో ఆ తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా మారింది కూలి చేస్తే కానీ పూట గడవని కుటుంబం తమ స్తోమతకు మించి అప్పులు చేసి పలు ప్రైవేట్ వైద్యశాలలో చికిత్సలు చేయించారు అయినా కానీ ఇద్దరు బిడ్డలు మంచానికే పరిమితమయ్యారు బాల్యం భారంగా మారింది 29 జనవరి 2020 చిత్తూరు జిల్లా పలమనేరు ఏరియా ఆసుపత్రిలో సదరన్ క్యాంపులో పిల్లలకు ఇద్దరికీ 90% అంగవైకల్యం ఉన్నట్టు అక్కడ ప్రభుత్వ వైద్యులు సర్టిఫికెట్ ఇచ్చారు వెంకీశ్వర్ 11000027829 ఐడి నెంబర్ తో వరప్రసాద్ 11000026028 ఐడి నెంబర్ తో నెలకు 6000 రూపాయలు ప్రభుత్వం పింఛనుందిస్తోంది తల్లిదండ్రులు ఇద్దరూ పిల్లల సంరక్షణకే పూర్తి సమయం కేటాయిస్తు న్నారు 90% అంగవైకల్యం ఉన్న వారికి కూ టమి ప్రభుత్వం 15000 రూపాయలు పింఛన్ అందిస్తోంది అయితే ఇలాంటి కడు నిరు పేదలకు అందించకపోవడం బాధాకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు తమకట్టి కడతేరుస్తారు అనుకున్న బిడ్డలు తమ కళ్ళ ముందే ఇలాంటి పరిస్థితి రావడంతో ఆ తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు ఇప్పటికైనా అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ స్పందించి అభాగ్యులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు

కలకాలం బతుకమ్మా

మొదటి పేజీ తరువాయి

ఆరాధించడం.. బతుకమ్మా అంటూ స్త్రీ శ్రేయస్సును కోరడం.. ఈ వేడుక అంతరార్థం! మండల పరిధిలోని వై కోడూరు గ్రామంలో గత ఆదివారం నుండి బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. నేటి సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నైవేద్యాలు సమర్పించి బతుకమ్మ ఉత్సవాలను ముగించనున్నారు. తొమ్మిది రోజులపాటు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు శ్రమించడం విశేషం. ఆయా రోజులలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను కన్నుల పండుగలా నిర్వహించారు. ప్రతిరోజు దాతల సహకారంతో అల్పాహారం ఏర్పాటు చేశారు. బతుకమ్మ ఉత్సవాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం గమనార్హం.

తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉందని కడప ఎమ్మెల్యే టిడిపి అని. పాలక వర్గం కూడా తెలుగుదేశం పార్టీ ఉంటే నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు వీలవుతుందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు టెండర్ ప్రక్రియ క్యాన్సిల్ అయ్యే సమయంలో శ్రీనివాసుల రెడ్డి చొరవ తీసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి బ్రిడ్జిలు నిర్మించేందుకు అనుమతులు తీసుకున్నారని తెలిపారు. గత వైసిపి నాయకులు ప్రజలను మోసం చేశారని బిడ్జిలు నిర్మిస్తున్నామంటూ 30 సార్లు టెంకాయ కొట్టారన్నారు. తీరా ఎన్నికలు సమయం దగ్గర పడే కొద్ది ప్రజలను మోసం చేసేందుకు మరోసారి టెంకాయ కొట్టి మోసం చేశారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం బిడ్జిలు రెండు పూర్తిచేసి 8 నెలల లోపు ప్రజలకు అందించనున్నమని తెలిపారు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ రెండు కీలక బ్రిడ్జిలు పూర్తయిన తర్వాత నగర ట్రాఫిక్ సమస్యలు తగ్గి, రవాణా సౌకర్యం మరింత మెరుగుపడనున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఎస్ ఈ చెన్నకేశవరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్ రెడ్డి, కాంట్రాక్టర్ శ్రీమన్నారాయణ, నాయకులు నగర అధ్యక్షులు మన్సూర్ అహ్మద్, నగర ప్రధాన కార్యదర్శి ముక్కర సుబ్బారెడ్డి, చల్ల రాజశేఖర్, రాజశేఖర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, సయ్యద్ అఫ్జల్, టిడిపి నాయకులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దొంగతనాల నివారణలో ముందస్తు చర్యలు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: అన్నమయ్య జిల్లా ఎస్పీ సూచనల మేరకు రాయచోటి పట్టణంలో దొంగతనాలు నివారణలో భాగంగా రాత్రిపూట అనవసరంగా రోడ్లపై తిరిగే అనుమానితులను మరియు లాడ్జిలలో అనుమానిత వ్యక్తులను సాంకేతికతను ఉపయోగించి ఎమ్ ఎస్ సి డి పరికరం ద్వారా వారి యొక్క వేలిముద్రలను తీసుకొని తనిఖీ చేయడం జరిగినది. పదేపదే అనవసరంగా రాత్రిపూట పట్టణంలో సంచరించే వ్యక్తులను అనుమానితులుగా విచారించే అవకాశం ఉన్నందున అటువంటి వ్యక్తులు రాత్రిపూట 10 గంటల తర్వాత అనవసరంగా తిరగవద్దని సూచన. అదేవిధంగా ఇంటి యజమానులు నిద్రించు సమయంలో ఇంటి గేట్లు మరియు తలుపులు తాళం వేయకుండా వదిలిపెట్టడం వంటి నిర్లక్ష్యం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటి పరిసరాలను కవర్ చేసే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, పండుగలు సెలవులు సమయంలో స్వగ్రామానికి వెళ్ళు వారు వారి యొక్క విలువైన ఆభరణాలు మరియు వస్తువులను వెంట తీసుకు వెళ్లగలరని అదేవిధంగా ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు మీరు గమనిస్తే వెంటనే డయల్ 100 కి కాల్ చేయడం ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వగలరని మోటర్ సైకిల్ ను పార్కింగ్ చేసినప్పుడు తప్పనిసరిగా ముందు చక్రానికి లాక్ వేసుకునే విధంగా ఏర్పాటు చేసుకోగలరని కోరుచున్నాము.

పాలకుల శీత కన్ను

మొదటి పేజీ తరువాయి

ఈ పాలశీతలకేంద్రం అభివృద్ధి చెందడమే కాకుండా లాభాల బాటలో కూడా పయనించింది. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చేది. ఇటు ఈ పాలశీతల కేంద్రం ద్వారా పాడి రైతులతో పాటు అక్కడ కార్మికులకు కూడా ఉపాధి కల్పించిన కేంద్రంగా పేరు గాంచింది. అప్పటి టీడీపీ ప్రభుత్వం టిఎన్‌టీయూసీ పాలశీతల కేంద్ర పతాకావిష్కరణ జులై 23వ తేదీ 1997న డెయిరీ టిఎన్టియుసి గౌరవ అధ్యక్షులు ఏఎస్ మనోహర్ అప్పటి జిల్లా టిడిపి అధ్యక్షులు బిఎన్ రాజసింహులు, అప్పటి పీలేరు ఎమ్మెల్యే జీవి.శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ ఏర్పాటు చేశారు. కార్మికులకు అక్కడ పనిచేసే సిబ్బందికి రావలసిన ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ప్రభుత్వం ద్వారా కూడా అనేక రాయితీలను కూడా కల్పించారు. తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీ డీడీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఐఎన్‌టియుసి- 22 అప్పటి జిల్లా అధ్యక్షులు సి కె బాబు,ముఖ్య అతిథిగా అప్పటి డిసిసి అధ్యక్షులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంయుక్తంగా పాలశీతల కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేయుట కోసం పతాకావిష్కరణ చేశారు. కార్మికులను పాడి రైతులను సంఘటితంగా చేసి కేంద్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. తర్వాత దశలో ప్రభుత్వాలు మారే కొద్దీ పీలేరు పాలశీతల కేంద్రం రాను రాను కనుమరుగైంది. ఎంతో విలువైన పాలశీతల పరికరాలు రికార్డులు విలువైన వస్తువులు శీతల కేంద్రంలోనే ఉండి పోయాయి. ప్రస్తుతం పాలశీతల కేంద్రం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా కూడా మారింది. కోట్లాది విలువైన ఈ పాలశీతల కేంద్ర స్థలంలో కబ్జాదారుల పరమవుతోంది. ప్రస్తుత పాలకులు పాలశీతల కేంద్రాన్ని పట్టించుకుంటే విలువైన పాలశీతల కేంద్రం స్థలం అన్యాక్రాంతం కాకుండా కోట్లాది విలువైన పరికరాలు కాపాడేవారైతారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంపద సృష్టించి సంక్షేమ, అభివృద్ధి రెండు సమ న్యాయం చేస్తామని సీఎం.చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అన్నారు. కాబట్టి ఇలాంటి కేంద్రంలో పీలేరును అభివృద్ధి పరుస్తూ కార్మికులకు ఉపాధి కల్పించడమే కాకుండా పాడి రైతులకు సౌలభ్యంగాను ప్రభుత్వానికి ఆదాయం వచ్చే దిశగా ఉంటుందని పాడి రైతులు తెలపడం విశేషం. ప్రభుత్వానికి ఆదాయం వచ్చే దిశగా పటిష్టమైన చర్యలు తీసుకుని భూకబ్జాదారుల చేతుల్లో అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాల్సి వుంది. ప్రభుత్వం చేయూతనిస్తే పాడి రైతుల ఆనందానికి హద్దులు ఉండవు. ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని విశ్లేషకుల అభిప్రాయపడుతున్నారు. ఏదైనా జేఎన్టీయూ కళాశాల గాని ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు గాని వినియోగించుకుంటే కూడా కబ్జా కోరల్లో నుంచి ఈ స్థలాన్ని కాపాడిన వారవుతారు. ప్రభుత్వం, పాలకుల స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.

మదనపల్లె జిల్లా హామీ ఏమైంది?

మొదటి పేజీ తరువాయి

నెరవేరుస్తామని, ముఖ్యమంత్రి చంద్రబాబు, అతని తనయుడు మంత్రి లోకేష్ ఇచ్చిన హామీ ఏమైందని జిల్లా సాధన సమితి కన్వీనర్ పీటీయం శివప్రసాద్ ప్రశ్నించారు. ఆదివారం స్థానిక జి.ఆర్.టి ఉన్నత పాఠశాల సందు మలిదశ మదనపల్లె జిల్లా ఉద్యమ సన్నాహక సమావేశం జరిగింది. మదనపల్లె జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈసమావేశంలో బీటీ కళాశాల కరస్పాండెంట్ వై.ఎస్. మునిరత్నం, వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రెడ్డిసాహెబ్, సిపిఐ రాష్ట్ర నాయకుడు తోపు కృష్ణప్ప, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు, బహుజన సమాజ్ పార్టీ పుంగనూరు నియోజకవర్గ నాయకుడు అడ్వకేట్ శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ మదనపల్లె జిల్లా సాధన కోసం, తొలివిడతలో 633 రోజుల పాటు సాగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన అందరికీ అభినందనలు తెలిపి, వారందర్నీ మలిదశ ఉద్యమంలోకి ఆహ్వానించడానికి, మదనపల్లె జిల్లా ఉద్యమ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. తొలి విడతలో జరిగిన మదనపల్లె జిల్లా ఉద్యమం, రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపిందని, దీంతో అప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు, అతని తనయుడు నారా లోకేష్‌లు దీనిపై సానుకూలంగా స్పందించారని చెప్పారు. మదనపల్లెలో జరిగిన మినీ మహానాడులోనూ, బెంగళూరు బస్టాండ్ వద్ద జరిగిన ఎన్నికల బహిరంగ సభలోనూ, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మదనపల్లె జిల్లా ఏర్పాటు చేస్తామని చంద్రబాబు ప్రకటించగా, యువగళం పాదయాత్ర సందర్భంగా పీలేరు, మదనపల్లెల్లో జరిగిన సభల్లో నారా లోకేష్ తమ ప్రభుత్వం రాగానే మొదటి ఆర్నెళ్లలోనే మదనపల్లె జిల్లా ఏర్పాటు చేస్తామని, మదనపల్లె, తంబళ్లపల్లి, పీలేరు, పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గాలతో జిల్లా ఏర్పాటు చేస్తామని, పవిత్ర భూమి మదనపల్లె, జిల్లా కేంద్రంగా ఉంటుందని నారా లోకేష్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాబోయే రెండు నెలల్లోనే మదనపల్లె జిల్లా సాధించుకోడానికి, ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సివుందని, ప్రజలందరూ స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. మలిదశ ఉద్యమంలో భాగంగా అక్టోబర్ 5 పీలేరులో వీసీకే పార్టీ - భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మదనపల్లెలో, సిపిఐ ఆధ్వర్యంలో బి.కొత్తకోటలో, బహుజన సమాజ్ పార్టీ, బహుజన సేన ఆధ్వర్యంలో పుంగనూరులో మలిదశ ఉద్యమ సన్నాహక సమావేశాలు నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని నాయకులు తెలియజేశారు. ఈసమావేశంలో తంబళ్లపల్లి నాయకులు కె.వి. రమణ, మనోహర్ రెడ్డి, పుంగనూరు నాయకుడు అడ్వకేట్ శ్రీనివాసులు, పీలేరు నాయకుడు నాగరాజు, మదనపల్లె నాయకులు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి జగన్మోహన్, చైతన్య సొసైటీ నిర్వాహకుడు చరణ్, బాస్ నాయకులు వీర్ బాషా, వై. గంగాధర్, తలారి కృష్ణ, జీ.వి. రమణ, సింగర్ రెడ్డెప్ప, తెట్టు శ్రీనివాసులు, దేగాని రమణ, డి. మోహన తదితరులతోపాటు బహుజన సేన నాయకులు జయన్న, భాను, వెంకీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం

విశాలాంధ్ర-వేముల: వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి ప్రారంబించారు. డాక్టర్ శరణ్య మాట్లాడుతూ స్త్రీలకు హీమో గ్లోబిన్, రక్త పోటు, మధుమేహం, రొమ్ము, గర్భసంచి, నోటి కాన్సర్స్ మొదలైన అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి వారికీ వాటి గురించి అవగాహనా కల్పించి మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. వ్యాధి లక్షణాలకు మందులు పంపిణీ చేశామని డాకర్ శరణ్య వివరించారు.

ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర-పులివెందుల: తిరుపతి ఇస్కాన్ టెంపుల్ ప్రధాన అర్చకులు గోవర్ధన్ విహారి దాస్ గారు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్‌టు పులివెందుల టీడీపీ కార్యాలయంలో తుంగభద్ర ప్రోజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి, వెంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాధ:రెడ్డిలను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలో ఇస్కాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని వారిని చైర్మన్ కోరారు. దీనిపై స్పందించిన మారెడ్డి జోగిరెడ్డి, రఘునాథరెడ్డిలు ఈ అంశాన్ని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి దృష్టికి తీసుకువెళ్తామని ఆ తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలియజేసి, పులివెందులలో ఇస్కాన్ ఆలయం నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయింపు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఇస్కాన్ ఆలయ నిర్మాణానికి కృషి: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో ఇస్కాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని రామగోపాల్ రెడ్డి నివాసంలో ఆదివారం ఇస్కాన్ టెంపుల్ ప్రధాన అర్చకులు గోవర్ధన్ విహారి దాస్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని రామగోపాల్ రెడ్డిని చైర్మన్ కోరారు. ఇందుకు స్పందించిన రామ్ గోపాల్ రెడ్డి ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని, ఆలయ నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయింపు జరిగేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రామగోపాల్ రెడ్డిని కలిసిన వారిలో వారితో పాటు పలువురు జనసేన నాయకులు ఉన్నారు.

న్యూస్ రీల్

గుజిరీ వ్యాపారులకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం గుజిరీ వ్యాపారులకు సీఐ సీతారామిరెడ్డి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇటీవల కాలంలో పంట పొలాల్లో డ్రిప్ పరికరాలు దొంగిలించడం, వాటిని గుజిరీ. వ్యాపారులకు విక్రయిస్తున్న నేపథ్యంలో సీఐ స్పందించారు. ఆ మేరకు పట్టణ పరిధిలోని గుజిరీ. వ్యాపారులను స్టేషన్ కు పిలిపించి పలు సూచనలు ఇచ్చారు. డ్రిప్ పరికరాలు అనేవి ఎంతో విలువైనవిని అలాగే రైతులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఇకనుంచి ఎట్టి పరిస్థితులలోనూ పొలాలలో ఉన్న మోటర్ వైర్లను. మోటార్ల పరికరాలను డ్రిప్ పరికరాలను కొనుగోలు చేయవద్దని వారిని ఆదేశించారు. డ్రిప్ పరికరాల విషయంలో అటు విక్రయించిన వారు ఇటు కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

విస్తృత వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-సిద్ధవటం: కడప-చెన్నై జాతీయ రహదారి భాకరాపేట చెక్ పోస్ట్ సమీపాన ఆదివారం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టి వాహనదారులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సలహాలు సూచనలు అందించారు. ఆదివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలని అతి వేగం ప్రమాదకరమని హైవే రోడ్డుపై వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని 15 మంది ద్విచక్ర వాహనదారుల పత్రాలు లేనందుల ఒక్కో ద్విచక్ర వాహనానికి 185 రూ చొప్పునఫైన్ విధించామని తెలిపారు. స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలోని ఎస్ వి డిగ్రీ, పీజీ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం నగరంలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నందు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ ఆనంద్ కుమార్ రెడ్డి, డాక్టర్ బి.వి రమణ, డాక్టర్ నాగేంద్ర కుమార్, డాక్టర్ ఎస్ ఏ కబీర్, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ శివ కుమార్‌లు హాజరయ్యారు వారు మాట్లాడుతూ వెంకటేశ్వర డిగ్రీ పీజీ 2000, 2002 బ్యాచ్ కు చెందిన రసాయన శాస్త్ర విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం రజతోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఎంతోమంది విద్యార్థులు మా విద్యాలయాలనుండి ఉత్తీర్ణులై భవిష్యత్తులో మంచి ఉద్యోగాలలో స్థిరపడడం మాకు ఎంతో గర్వకారణమని అన్నారు. ఎంతోమందిని ప్రయోజకులుగా చేసిన విద్యాలయాలను మరిచిపోకుండా ఇటువంటి కార్యక్రమాలు చేయడం అధ్యాపకులుగా మాకు గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఊరికి శ్రీరాముల ఆలయం ఉండాలి

విశాలాంధ్ర-వీరబల్లి: ప్రతి ఊరిలో కూడా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సీతారాముల ఆలయం తప్పక నిర్మించుకోవాలని ఎమ్మెల్యే ఆకే పార్టీ అమరనాథ్ రెడ్డి పేర్కొన్నారుమండలంలోని సానిపాయ గ్రామం, జింక హరిజనవాడలో సీతారాముల నూతన ఆలయ ప్రారంభోత్సవం లో రాజంపేట శాసనసభ్యులు అకేపాటి అమర్నాథ్ రెడ్డి తో పాటు పాల్గొన్న వైసీపీ సీనియర్ నాయకులు గాలివీటి విజయభాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సానిపాయి గ్రామం, జింక హరిజనవాడలో శ్రీవాణి ట్రస్ట్ మరియు మన్నూరు కేకే రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ట బిల్డర్స్ కడప వారి పర్యవేక్షణలో నిర్మించిన సీతా రాముల ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమలో వైసీపీ సీనియర్ నాయకులు గాలివీటి విజయభాస్కర్ రెడ్డి, వైసీపీ నాయకులు గాలివీటి వీర్రానాగిరెడ్డి సీతారామరాజు ట్రస్ట్ సభ్యులు సుభోద్ రెడ్డి స్థానిక నాయకులు, టీటీడీ ఆలయ కమిటీ సభ్యులు అంజి జింక హరిజనవాడ ప్రజలు పాల్గొన్నారు.

టిడిపి ఇంఛార్జిని కలిసిన సిద్దవటం నేతలు

విశాలాంధ్ర-సిద్ధవటం: రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజును సిద్ధవటం మండల టిడిపి నేతలు ఆదివారం అత్తి రాళ్ల గ్రామంలో కలిసి ఘనంగా సత్కరించి పలు మండల సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు మండలంలోని, టక్కోలి గ్రామంలో నూతన చౌక దుకాణం ప్రారంభోత్సవము, చేయాలని మండల టిడిపి నేతలు ఆహ్వానించారు ఈ సందర్భంగా, ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య, పార్లమెంటు కార్యదర్శి నాగముని రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారం కోసం కష్టపడ్డ గ్రామస్థాయి కార్యకర్తలను గుర్తించి వారికి న్యాయం చేయాలని పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలు ఇంటికే పరిమితం అయ్యారని అలాంటి కార్యకర్తలను గుర్తించి గ్రామ కమిటీలలో సముచిత న్యాయం చేయాలని తెలిపినట్లు వారు తెలిపారు. పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాజశేఖర్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మాజీ డైరెక్టర్ మల్లు వెంకట సుబ్బారెడ్డి, కాడే చెంచయ్య నాయుడు, పార్ల శ్రీనివాసులు తదితర నేతలు పాల్గొన్నారు.

అమ్మవారి రూపం ఊహా చిత్రం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: విజయదశమి పండుగ సందర్భంగా జాతీయ స్థాయి గుర్తింపు పొందిన ప్రముఖ చిత్రాకారుడు, నటుడు, రచయిత, రంగస్థలం దర్శకుడు ఎస్. అభినయ్ కొంచెం నుంచి చాలు వారిన అమ్మవారి ఊహ చిత్రం ఆదివారం "అమ్మవారి రూపం" పేరుతో పాటు కవిత రాసి ఆయన విడుదల చేశారు. సమాజంలో కళలకు ఎంతోప్రాముఖ్యత, చరిత్ర ఉంటుంది. ఒక్కో కళ ఆయా సందర్భానుసారం పుట్టికొచ్చి దృఢంగా అల్లుకుపోయి కళాకారున్ని పేరు ప్రతిష్టలు తీసుకొస్తాయిఅనడంలోఎటువంటి సందేహం లేదు. ఈ పెయింటింగ్ కేవలం మూడు రంగులు ఉపయోగించిన అమ్మవారి చిత్రం అందరిని ఎంత గానో ఆకట్టుకుంటుంది. కళాకారుడు అభినయ్ మాటాడుతూ ప్ర పంచం ఒక పద్మవ్యూహం కవిత్వం మొక తీరని దాహం అన్నారు. కవిత్వమే కాదు ప్రతిదీ తీరని దాహం వంటిదే తాగే కొద్దీ దాహం మె క్కు వైనట్లు కళారాధన చేసే కొద్ది ఇంకా చే యాలి, ఏదో సాధించాలన్న తపన కళాకారు ల్లో పెరుగుతూ ఉంటుంది ఆ కారణంగానే ఈ చిత్రాన్ని చిత్రీకరించడం జరిగిందన్నారు.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారిని దర్శించిన కమ్మరి పార్వతమ్మ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ ఆదివారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం మహా నివేదన మందిరంలో దివంగత మఠాధిపతులు పెద్ద కుమారుడైన నొస్సం వెంకటాద్రి స్వామి దంపతులతో వారిని కలిసి చీర సారె పసుపు కుంకుమ అందించారు. చైర్మన్ కమ్మరి పార్వతమ్మ వీరిని సంప్రదాయం ప్రకారం సతీసమేతంగా సత్కరించిన స్వామి వారి 8వ తరం వారసులు నొస్సం వెంకటాద్రిస్వామి, వారి సోదరుడు దత్తాత్రేయ స్వామి. ఈ కార్యక్రమంలో వేద పండితులు ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం మత్తులో దారి తప్పుతున్న యువత

విశాలాంధ్ర-సుండుపల్లె: మద్యంమత్తులో యువత దారి తప్పుతూ విచ్చలవిడితనానికి సోపానంగా ప్రభుత్వం మద్యం చౌకతో పాటు మద్యం షాపులు, బెల్టు షాపులు విరివిగా ఉండడంతో మద్యం ఎక్కడపడితే అక్కడ దొరుకుతుండడంతో మండల కేంద్రంలోని అగ్రహారం, పోలీస్ స్టేషన్ సమీపంలోని కొంతమంది యువకులు పట్టపగలు నడిరోడ్డుపై మద్యం మత్తులో తూగుతూ కేకలు వేస్తూ హల్చల్ చేస్తున్నారు. సబ్‌రిజిస్టర్ కార్యాలయం సమీపంలో కొంతమంది, శివాలయం దిగువ భాగంలో కంపచెట్ల మధ్యలో యువకులు మద్యం సేవించి చేతిలో బీరు బాటిల్లతో హంగామా చేస్తూ ఆదివారం కనిపించారు. మరికొంతమంది పట్టపగలు గంజాయి సేవిస్తున్నారని స్థానికులు మాట్లాడుకుంటున్నారు. మద్యం షాపులు యజమానులకు జేబులు నింపుకోవడం లక్ష్యంగా పనిచేస్తున్నారని వయసుతో సంబంధం లేకుండా ఎవరికి పడితే వారికి మద్యం విక్రయించడం పరిపాటిగా మారిందని మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు బెల్టు షాపులను విరివిగా దొరుకుతుండడం సంబంధిత అధికారులు చూసి చూడలేనట్టు వ్యవహరించడంతో మితిమీరి పోయిందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

స్వీట్ మెమోరీస్ గుర్తుకొస్తున్నాయి..

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో స్టార్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. 2008-09 సంవత్సరం 10 తరగతి విద్యార్థులు మొదటిసారిగా కలుసుకొని తమ స్వీట్ మెమోరీస్ గుర్తుచేసుకుంటూ ఒకరికి ఒకరు ఆప్యాయంగా పలుకరిం చుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ భార్య పిల్లలతో కలసి వచ్చి చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం ఒక్కొక్కరు తాను ఏ విదంగా చదివినది, ఉపాధ్యాయులు కొట్టిన దెబ్బలు, చదివిన చదువులు, చేసే ఉద్యోగాలను అందరికి చెప్పుకొచ్చారు. ఉన్నత స్థానాల్లో ఉన్నామని, అదంతా ఉపాధ్యాయులు నేర్పిన విద్య, క్రమశిక్షణ మా జీవితాలకు బాటలు వేశాయన్నారు. ఎక్కడ ఉన్నా ఏ స్థాయిలో ఉన్న కన్న తల్లిదండ్రులను, చదువులు చెప్పిన ఉపాధ్యాయులను మరిచి పోవద్దని స్టార్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ గౌస్, గౌస్ పీర్, ఉపాధ్యాయులు మస్తాన్, బాలస్వామి, విల్సన్, రవి కిషోర్, ఖాదర్ బాషా, గంగయ్య, ఖాదర్ వల్లి, భాస్కర్‌లు సూచించారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేసి అందరికి ఆదర్శంగా నిలవాలని కోరారు. అనంతరం గురువులను విద్యార్థులు మెమెంటోలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం అందరూ సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు నాయబ్ రసూల్, భరత్, సుభాన్, జాఫర్, ప్రియాంక తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిన పుల్లెల బృందం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫ్ కేషన్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పుల్లెల రమేష్ బాబు ప్రమాణ స్వీకారం చేయుచున్న శుభ సందర్భంగా 28తేది ఆదివారం రాత్రి రైల్వేకోడూరు నుంచి రమేష్ బాబు అనుచరవర్గం పెద్దఎత్తున తరలివెళ్లారు. సోమవారం విజయవాడ మురళి హెటల్ పార్చునర్ పార్కులో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. చైర్మెన్‌తో పాటు డైరెక్టర్లు అందరూ అందరి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

శాంతి మార్గంలో ప్రతిఒక్కరు నడవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని గుంతబజార్ సర్కిల్ వద్ద వికాస్ సంస్థల అధినేత సుభాన్ బాషా ఆధ్వర్యంలో జష్న్ యే మీలాదున్ నాతియా మెహఫిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.దేశ వ్యాప్త కవులు నభీల్ బర్కతి, ఇమ్రాన్ బర్కతి, ఫర్హాన్ బర్కతి, షహజ్ ఆర్ఫీ పాల్గొనీ మహమ్మద్ ప్రవక్తను కొనియాడుతూ తమ కవిత్వాన్ని వినిపించారు. అన్నదానం నిర్వహించారు.

ఘనంగా నాగారపమ్మ తల్లికి పూజలు

విశాలాంధ్ర-సుండుపల్లె : పెద్దినేని కాలువ పంచాయతీ బండకాడ ఈడిగ పల్లెలో వెలసి వున్నా నాగారపమ్మ తల్లి ఆలయంలో ఆదివారం పూజారులు అమ్మవారికి పూలు, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలను అంద జేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనాలు, తలనీలాలు సమర్పించారు.

బండి సంజయ్‌ను కలిసిన గొర్రె శ్రీనివాసులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సెంట్రల్ హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, డిప్యూటి హెూమ్ మినిష్టర్ జాతీయ బీజేపి నాయకులు బండి సంజయ్‌ను కరీంనగర్‌లో ప్రొద్దుటూరు బీజేపి నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం బండి సంజయ్‌ను గొర్రె శ్రీనివాసులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సోషల్ మీడియా జోనల్ ఇంచార్జ్ గొర్రె కృష్ణ పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత నడుం బిగించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్ : స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక రెడ్‌క్రాస్ భవన్లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ ప్రస్తుత పాకిస్తాన్ పంజాబ్ బంగాలో కిషన్ సింగ్ విద్యావతి దంపతులకు 1907 సెప్టెంబర్ 28న భగత్‌సింగ్ జన్మించారు. చిన్న వయసులోనే స్వాతంత్ర ఉద్యమానికి ఆకర్షితుడై రవి అస్తమించని సామ్రాజ్య వాద బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టి యువతను స్వాతంత్ర సంగ్రామంలో అగ్రభాగాన నిలిపా రన్నారు. జలియన్వాలాబాగ్ ఘటన, నాలాలజపతిరాయిని బ్రిటిష్ వారు దాడి చేసి చంపడాన్ని భగత్ సింగ్ అతివాద పోరాటానికి అంకురార్పణ ఏర్పడిందన్నారు.11 సంవత్సరాల మోడీ పాలనలో నల్లధనం వెలికితీత, ఉద్యోగాలు, జన్ధన్ యోజన, ధరల స్థిరీకరణ, పన్నుల తగ్గింపు, రైతుల ఆదాయం రెట్టింపు, విద్యారంగ పరిరక్షణ, మహిళా సాధికారత, సమగ్రా భివృద్ధి వంటి ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యా రన్నారు. దేశంలో ఉన్న మత ఉన్మాద అభివృద్ధి నిరోధక బిజెపి ప్రభుత్వంపై భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటానికి యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.ప్రభాకర్, ఏఐ ఎస్ఎఫ్ నాయకులు తేజ అరుణ్ అకిరా నంద అశోక్ నిఖిల్ శివ నాగేంద్ర ప్రదీప్ నాగార్జున పాల్గొన్నారు.

హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ, చైల్డ్ ఫండ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం ఐఈసీ ప్రచార రథం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. దొరసానిపల్లె, మీనాపురం, అనం తపురం, కల్లూరు, కొత్తపల్లి, ఖాదరబాద్‌లలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆర్‌డీఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్‌కుమార్, పుల్లయ్య, భాగ్యలక్ష్మి, సునీత, ఉమామహేశ్వరి, వంశీకుమార్ పాల్గొన్నారు.

ఎస్సారైటి-కేంబ్రిడ్జ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎంఓయూ

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజ నీరింగ్ కళాశాల బెంగుళూరులోని కేంబ్రిడ్జ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నార్త్ క్యాంపస్ వారితో ఒక అవగాహన పెంచుకున్నట్లు ప్రిన్సిపల్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సంధర్భంగా చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి హర్శం వ్యక్తం చేశారు.

డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ప్రతి ఒక్కరూ ఉపయోగించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసీపీ కార్యకర్తల కోసం రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించిన వైసీపీ నాయకులు ఆదివారం కడప నగరంలోని మాజీ డిప్యూటీ క్యాంపు కార్యాలయంలో డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్‌ను మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ బాషా , ఇంచార్జ్ మేయర్ ముంతాజ్ బేగం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్యాయానికి గురవుతున్న వైసీపీ కార్యకర్తల కోసం రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను ప్రతి ఒక్కరూ ఉపయోగించాలన్నారు. రాష్ట్రంలో వైసీపీ నేతలు, కార్యకర్తలపై దొంగ కేసులు అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేస్తున్నారు. కడపలో కూడా కేసులు నమోదు చేశారు.అక్రమ కేసులకు అదిరేది బెదిరేది, భయపడేది లేదన్నారు. ప్రజల శ్రేయస్సు గురించి ఆలోచించకక పోగా బాలకృష్ణ జులయిలా ప్రవర్తించడం సిగ్గు చేటన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాకా సురేష్, బాలస్వామి రెడ్డి, మహమ్మద్ షఫీ, శ్రీరంజన్ రెడ్డి, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ యానాదయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, మునిశేఖర్ రెడ్డి, నార్త్ జోన్ అధ్యక్షులు బిహెచ ఇలియాజ్, ఈస్ట్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, సౌత్ జోన్ అధ్యక్షులు ఐస్ క్రీమ్ రవి, వెస్ట్ జోన్ అధ్యక్షులు నాగమల్లారెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు టి.పి.వెంకట సుబ్బమ్మ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మహిళ నగర అధ్యక్షురాలు బండి దీప్తి, కో ఆప్షన్ సభ్యురాలు మరియలు, నగర వైయస్‌ఆర్టియుసి అధ్యక్షుడు నాగరాజు, అస్గర్ అలీ ఖాన్,ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు కంచుపాటి బాబు,జమీల్, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, జిల్లా బిసి ప్రధాన కార్యదర్శి షిండే రవి, రాష్ట్ర నాయకులు జమాల్ వలి, రాయల్ బాబు, షఫీ, డాక్టర్ మురద్, శ్రీరాములు, కృష్ణారెడ్డి, మహిళా నాయకురాలు సుజిత, తులసమ్మ, శివమ్మ, ఉన్నారు.

సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

విశాలాంధ్ర-రాయచోటి: సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, మానవత సంస్థ సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వైవిఎన్ఆర్ విద్యాసంస్థల అధినేత జయప్రకాష్ రెడ్డి, సంకల్ప హాస్పిటల్ వైద్యులు ప్రశేన్ రెడ్డిలు కోరారు. రాయచోటి పట్టణం ప్రతిభ జూనియర్ కళాశాలలో మానవతా సంస్థ నెల వారి సమావేశం చైర్మన్ అరమటి శివగంగ రెడ్డి, అధ్యక్షులు అంకం జయచంద్ర రెడ్డి, ఆత్మీ య సహకార కమిటీ చైర్మన్ వెంకట రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బ్రహ్మ నందరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వెంకటరమణ, సెక్రటరీ సన్నీ నాయక్, మాజీ అధ్యక్షులు గాండ్లపెంట ఖాదర భాష, మాజీ సెక్రెటరీ వెంకటరమణ నాయుడు, సుదర్శన్ రెడ్డి, శివారెడ్డి, గంగాధర్ నాయుడు, భోజనపు శివరామకృష్ణ, తదితర మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హోలిస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 3కే వాక్‌థన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సెప్టెంబర్ 29వ తేదిన ప్రపంచ హృదయ దినోత్సవం సంధ ర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీశ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ వారు ఆదివారం ఉదయం 3కే వాక్‌థన్‌ని నిర్వహించారు. గుండె సంరక్షణపై, ఆరోగ్యకరమైన జీవన శైలిపై అవగాహణ కల్పించారు. ఈ సంధ ర్భంగా హాస్పిటల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర్ వర్మ మాట్లాడుతూ గుండె నొప్పి వచ్చే ముందు లక్షణాలు ఛాతి నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అలసట, గుండె దడ ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడే వెంటనే గుండె సంబంధిత వైద్య సహాయం తీసుకోవడం ఎంతో అవసరం అని తెలియజేశారు. ఆహారంలో కొవ్వు పదార్థాలను తగ్గించుకోవాలని, ఒత్తిడిని తగ్గించుకోవాలని, హెల్తీ ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ హరీష్ బాబు, జనరల్ మేనేజర్ నరసింహారావు, పాల్గొన్నారు.

పెయింటర్ల సంక్షేమంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పెయింటర్ల సంక్షేమంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు, ఏపీ భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యేసోబు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక మార్కెట్ యార్డ్ నందు ప్రొద్దుటూరు పెయింటర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం పట్టణ అధ్యక్షులు నాగేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశాన్ని ఉద్దేశించి పి.సుబ్బరాయుడు, యేసోబులు మాట్లాడుతూ భవణ నిర్మాణ రంగంలో 36రకాల కార్మిక వర్గం ఉన్నారని అయితే అందులో కీలకమైన పెయింటర్ల పరిస్థితి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి దయనీయంగా తయారైందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం అంటే వారు మరణించిన లేదా వారి భార్య, కుమార్తెలు డెలివరీ సమయంలో అయ్యే ఖర్చులకు ఈ నిధి నుండి సహకారం అందించాలన్నారు. ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికుడి కుటుంబం పోషణ కోసం క్లెయిమ్స్ చేసుకునే సదుపాయాలు,భవన నిర్మాణ కార్మికుడి పిల్లల చదువులకు స్కాలర్‌షిప్‌ల పేరుతో ప్రోత్సహకాలు వంటి పథకాలను అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు చట్టసభల్లో భవణ నిర్మాణ కార్మికుల బ్రతుకులపై గళం విప్పాలని పెండింగ్ క్లెయిమ్స్ విడుదల చేయించాలన్నారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో పట్టణ ఉపాధ్యాక్షులు వై.వెంకటకృష్ణ, జాయింటగ్ సెక్రటరీ ఎస్ఎంఎస్ బాష, వర్కింగ్ ప్రెసిడెంట్ రొక్కం సుబ్బరాయుడు, ట్రెజరర్ సాంబయ్య, సలహాదారులు వి.వరప్రసాద్, సిరాజుద్దీన్, మదన్, పి.రవి, ఆర్.మెరీన్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మెన్ పట్నం లక్ష్మణ్‌కు ఘనంగ సన్మానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ కమిటీ వైస్‌చైర్మెన్ రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడి, ప్రమాణస్వీకారం చేసిన పట్నం లక్ష్మణ్‌ను ప్రొద్దుటూరు అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ కార్యాల యంలో ఘనంగా సంఘం పెద్దలు ఘనంగా సన్మానించారు. పట్నం లక్ష్మణ్ మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

200 మందికి ఉచిత వైద్యం

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : చిలమకూరు ఇండియా సిమెంట్స్ (అల్ట్రాటెక్ అనుబంధ సంస్థ) ఆధ్వర్యంలో చిలముకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 మంది చిలమకూరు, సమీప గ్రామాల ప్రజలు వైద్య సేవలు పొందారు. తొలుత శిబిరాన్ని పరిశ్రమ విపి పి.సుబ్రహ్మణ్యం, హెచ్ ఆర్ హెడ్ బి నాగిరెడ్డి ప్రారంభించగా కడపకు చెందిన శ్రీకర హాస్పిటల్స్, ప్రొద్దుటూరుకు చెందిన అభిలాష్ నేత్ర వైద్యశాల వైద్యులు పాల్గొని చికిత్సలు నిర్వహించారు. గుండె వ్యాధుల నిపుణులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎముకలు, నరాల వ్యాధి నిపుణులు డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఊపిరి తిత్తుల వ్యాధి నిపుణులు డాక్టర్ రామాంజుల రెడ్డి, చెవి ముక్కు గొంతు వ్యాధి నిపుణులు డాక్టర్ బాల గుర్రప్ప, దంతవ్యాధి నిపుణులు ప్రియాంక, కంటి వైద్య నిపుణులు గురు అభిలాష్, పరిశ్రమ వైద్యులు డాక్టర్ లోకేష్, మీనా రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి ఈసీజీ, 2 డిఈసిఓ, బిపి, షుగర్, బిఎండి ఎముకల సాంద్రత పరీక్ష, ఊపిరితిత్తుల పరీక్షలు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు.

కార్పొరేట్ సెలూన్‌షాప్‌లను వ్యతిరేకిస్తూ నాయి బ్రాహ్మణుల నిరసన ర్యాలీ

విశాలాంధ్ర - బద్వేల్ : పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద నుండి మైదుకూరు రోడ్డు కొత్తగా ఏర్పాటు చేస్తున్న కార్పొరేట్ సెలూన్ షాపు వద్దకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు సంబంధించిన క్షౌర శాలలను ఇతరులు నిర్వహించి మా కడుపు కొడుతున్నారంటూ నిరసన వ్యక్తం చేసిన నాయి బ్రాహ్మణులు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి మా కులవృత్తిని కాపాడి మాకు న్యాయం చేయాలని కోరారు.

కేశఖండన వేడుకల్లో డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు రూరల్ మండలంలోని చౌడూరు గ్రామానికి చెందిన బత్తల వారి కేశఖండన(చంద్రశేఖర్ గారి మనవళ్లు) వేడుకల్లో డా.జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు ప్రవీణ్ కుమార్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల షణ్ముఖ రెడ్డి, వెలవలి నవీన్‌కుమార్ రెడ్డి, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహీద్దీన్, భగత్‌సింగ్ కాలనీ పట్నం మాబాష, రామాపురం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రొద్దుటూరు పట్టణంలోని స్థానిక వినాయక నగర్‌లో మందార్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ వేడుకల్లో డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

మానవతా ఆర్థిక సాయం..

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : కిడ్నీ వ్యాధితో ఇబ్బందులు పడుతున్న పట్టణానికి చెందిన బూసిగాల్ల గోపాల్ కు వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక మానవతా స్వచ్ఛంద సంస్థ కమిటీ పక్షాన రూ. 5 వేలు ఆర్థిక సాయం ఆదివారం అందజేశారు. అంతకుముందు స్థానిక గౌతమ్ స్కూల్ ప్రాంగణంలో యూనిట్ చైర్మన్ రఘురామిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్యక్రమంలో డైరెక్టర్లు రమేష్ బాబు, డా..రామాంజనేయరెడ్డి, జి మల్లికార్జున రెడ్డి కార్యవర్గ సభ్యులు రంగయ్య, ఓబులయ్య, సతీష్ కుమార్, కత్తి ప్రతాపరెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బరాయుడు, భాస్కర్, శివరామిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి,రవి, శ్రీరాములు పాల్గొన్నారు.

భగత్‌సింగ్, గుర్రం జాషువాలకు నివాళి

విశాలాంధ్ర - నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లి పంచాయతీ అరవపల్లెలోని బచ్చు భవన్ నందు దేశం గర్వించదగ్గ ఇరువురు మహనీయుల భగత్ సింగ్, గుర్రం జాషువాల జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విభా ఎరుడైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ జయ భాస్కరరావు అధ్యక్షతన ఆదివారం నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా లయన్ మన్నెం రామమోహన్ మాట్లాడుతూ గుర్రం జాషువా పల్నాడు ప్రాంతంలో జన్మించారని వారు తన కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢాచారాలపై జలుపిస్తూ సుప్రసిద్ధ నవలలు గబ్బిలం, పిరదోసి లాంటి మంచి ప్రాముఖ్యత పొందిన నవలల ద్వారా సమాజాన్ని చైతన్యపరిచే ప్రయత్నం చేశారని తెలిపారు. భారత స్వతంత్ర ఉద్యమ పోరాటంలో వేలాదిమంది యువకులు స్ఫూర్తిని నింపుతూ బ్రిటిష్ వారి పై పోరాటం సలిపి చరిత్ర పుటలకు ఎక్కిన సర్దార్ భగత్ సింగ్ పంజాబ్లో జన్మించారని, ఇప్పుడు ఆయన జన్మస్థలం దేశ విభజన కారణంగా పాకిస్థాన్లో ఉన్నదని, తన 13వ ఏటనే భారత స్వాతంత్ర ఉద్యమ పోకడలు అలవర్చుకొని యువకులందరినీ ఏకం చేసి ఉద్యమం చేస్తున్న సమయంలో లాలా లజపతిరాయ్ ని బ్రిటిష్ వారు కొట్టి చంపడంతో ఆవేశానికి లోనై బ్రిటిష్ పోలీస్ అధికారిని చంపారన్న ఆరోపణ మీద ఢిల్లీ శాసనసభ మీద బాంబు వేశారన్న అకారణంగా నిండా పాతికేళ్ళు కూడా నిండని ఆ నవ యువకుడిని ఉరితీసి చంపడం జరిగింది, అటువంటి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు భగత్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బచ్చు జయ భాస్కరరావు, కుర్రా మణి యాదవ్, ఉప్పు శెట్టి సుధీర్, మోడపోతుల రాము, మంటి మారయ్య,గండికోట కృష్ణ కుమార్, ఆంజనేయులు, తీగల కుంట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

9వ వార్డులో నూతన రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో 9,వ వార్డు ఆంజనేయ నగర్ లో కూటమి ప్రభుత్వంలో వచ్చిన కొత్త రేషన్ కార్డులను ఏ,ఎంసీ డైరెక్టర్ చిన్ని సుబ్బారావు 9, వార్డ్ టిడిపి ఇన్చార్జ్ మస్తాన్ బాబు సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో వార్డులో పలువురికి అందజేశారు.

ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇంటర్న్ షిప్ కార్యక్రమం

విశాలాంధ్ర - బద్వేలు : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బద్వేలు 10వ తరగతి విద్యార్థులకు దసరా సెలవుల్లో భాగంగా వొకేషనల్ ఎడ్యుకేషన్ ఇంటర్న్షిప్ కార్యక్రమం నిర్వహిస్తోంది. ట్రైనర్ ఎం. అక్షయ్ కుమార్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు హెూండా, సుజుకి, హీరో లక్ష్మీ నరసింహ ఆటోమొబైల్స్, వెంకటేశ్వర ఆటో డెకార్స్ వంటి షోరూమ్స్ గ్యారేజీలలో 10 రోజుల ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ జీసీడీఓ వొకేషనల్ విభాగం అధికారి దార్ల రూత్ ఆరోగ్యం మేరీ పరిశీలించి, విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ట్రైనర్ అక్షయ్ కుమార్‌ను అభినందించారు. "విద్యార్థులకు ఇలాంటి ప్రత్యక్ష శిక్షణ ఇవ్వడం వలన వర్క్ ఎక్స్పీరియెన్స్ లభించి, చదువుపై ఆసక్తి మరింత పెరుగుతుందన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన హెడ్‌మాస్టర్ జి.వి. సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, గ్యారేజ్ షోరూమ్ యజమానులకు ధన్యవాదాలు తెలిపారు.

17వ డివిజన్‌లో స్మార్ట్‌కార్డుల పంపిణీ

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : కమలా పురం నియోజక వర్గం లోని 17వ డివిజన్‌లో ఆదివారం 17వ డివిజన్ ఇన్‌చార్జి మునీంద్ర, మామిళ్లపల్లె మాజీ ఉప సర్పంచ్, యువనేతలు మధు సూదన్ యాదవ్ చేతుల మీదుగా స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా క్రమం తప్ప కుండా రేషన్ పంపిణీ జరుగుతుందని రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తేవాలని వారు వెల్లడించారు. సోమవారం కమలా పురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్యరెడ్డి డివిజన్‌లో పర్యటిస్తారని ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే ఆయన దృష్టికి తీసుకురావాలని వారు డివిజన్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు డివిజన్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

నేడు మండలాల్లో ఎమ్మెల్యే పర్యటన.. స్మార్ట్ కార్డులు పంపిణీ చేయనున్న చైతన్య.

విశాలాంధ్ర - ఎర్రగుంట్ల : కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి నేటి సోమవారం మూడు మండలాల్లో పర్యటించనున్నారు. ఉదయం 8:30కు వీరపునాయుని పల్లె మండలం గంగిరెడ్డి పల్లె, 10 గంటలకు పెండ్లిమర్రి మండలం చీమలపెంటలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు ఎమ్మెల్యే పంపిణీ చేయనున్నారు. అలాగే చింతకొమ్మదిన్నె మండలం కార్పొరేషన్ పరిధి (అంగడి వీధి) 17వ డివిజన్ పరిధిలోని ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు కమలాపురం టిడిపి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ఆయా మండలాల్లో ఎమ్మెల్యే చైతన్య రెడ్డి పాల్గొనే కార్యక్రమాలలో టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

దాసాలమ్మకు ఆకేపాటి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - నందలూరు: మండలంలోని తోగూరుపేటలో శ్రీ దాసాలమ్మ గ్రామ దేవత అమ్మవారి వార్షికోత్సవ ఉత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్ఆర్సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటీ అమర్ నాథ్ రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జొన్న వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ రవీంద్ర రెడ్డి,సంతోష్,భాస్కర్ రెడ్డి, నరసయ్య, గుండు మల్లికార్జున రెడ్డి, ముమ్మడిశెట్టి సుధాకర్, పల్లె గ్రీష్మంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివాలయాన్ని అన్ని విధాల అభివృద్ధి : చైర్మన్‌గా నాగేశ్వరరావు నాయుడు బాధ్యతలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడపలోని మృత్యుంజయ కుంటలో వెలసిన శ్రీ మృత్యుంజయశ్వర స్వామి శివాలయం ఆలయ చైర్మన్‌గా పల్లెనేని నాగేశ్వర రావు నాయుడు ఆయనతో పాటు కమిటీ సభ్యులు చింతల వెంకట రమణ నాయుడు మరికొందరు కలిసి ఎమ్మెల్యే మాధవి రెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఆలయ ఆవరణంలో ఘనంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగేశ్వరరావు నాయుడు మాట్లాడుతూ పురాతనమైన మహిమగల శివాలయానికి చైర్మన్‌గా నన్ను నియమించిన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి నియోజక వర్గం ఎమ్మెల్యే మాధవి రెడ్డిలకు ధన్యవాదాలు తెలుపుతూ గుడి అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి పునర్నిర్మానానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఆయన తెలిపారు. టీడీపీలో నాలాంటి కార్యకర్తకు పెద్ద బాధ్యతలు అప్పజెప్పడం చాలా గొప్ప విషయమన్నారు. కమిటీ సభ్యులు వెంకటరమణ నాయుడు మాట్లాడుతూ శివాలయం గుడి అభివృద్ధి చేయడంలో తనకు అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడికి, ఎమ్మెల్యే మాధవి రెడ్డికి రుణపడి ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆలయ అభివృద్ధి నోచుకోలేదన్నారు. ఈ ఆలయం అభివృద్ధి చేసేందుకు ఆ శివుడే తనకు ఈ అవకాశం ఇచ్చాడన్నారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శివాలయం ఆలయం త్వరలోనే టీటీడీ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆలయ ఈవో, పూజారులు, టిడిపి కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.

కడప కేజీబీవీ ఉద్యోగుల వేతనాలు విడుదల చేయాలి..ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లాలోని దాదాపు 45 మంది కేజీబీవీ టైప్ 3, 4 లో నాన్ టీచింగ్ స్టాఫ్ మహిళా సిబ్బందికి 11 నెలలు గా ఒక్క నెల వేతనం కూడా ఇవ్వకపోవడం తో అర్ధకాలితో అలమటిస్తూ విధుల్లో ఉన్నారని, 2024 నవంబర్ లో నోటిఫికేషన్ ద్వారా ఎంపిక అయి విధుల్లో ఉన్న వీరికి వేతనాలు విడుదల చేయకుండా పట్టించుకోకపోవడం చాలా బాధాకరమైన విషయమని తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టి కేంద్రీకరించి వేతనాల విడుదలకు కృషి చేయాలని లేని పక్షంలో విజయవాడ సర్వ శిక్ష అభియాన్ రాష్ట్ర కార్యాలయం ఎదుట ఆమరణ దీక్షకు దిగుతామని ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డిలు హెచ్చరించారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో ఉద్యోగులతో కలిసి సమావేశం నిర్వహించి మాట్లాడారు. 11 నెలలుగా వేతనాలు విడుదల చేయకుంటే మేము ఎలా జీవనం కొనసాగించాలని, ఈ విషయం వల్ల కుటుంబ భారమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.. తక్షణమే ఇంకా నిర్లక్ష్యం చేయకుండా వేతనాల విడుదలకు కృషి చేయాలని లేని పక్షంలో రాష్ట్ర సర్వ శిక్ష అభియాన్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్షకు మహిళా ఉద్యోగులు కూర్చుంటామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు అజిత, మౌనిక,నాగమణి,కృష్ణ, సునీత తదితరులు పాల్గొన్నారు..

సురక్షిత మంచివాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన వీరభద్ర స్వామి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండలంలోని తోట్లపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న పాపిరెడ్డి పల్లె ఎస్సీ కాలనీలో ఫ్లోరైడ్ వాటర్‌తో ప్రజలు ఇబ్బందులు పడకుండా వాటర్ కోసం తోట్లపల్లె రావాలంటే ప్రజలు కొంత ఇబ్బందులకు పడుతున్నారని ప్రజలను ఉద్దేశించి అదే గ్రామంలో అదే గ్రామంలో సురక్షిత సుగుణ ఆర్వో వాటర్ మంచినీటి ప్లాంట్ ను యాజమాన్యం కొడవడికంటి గురవయ్య ఆధ్వర్యంలో సుగుణ ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 8వ తరం వంశస్థులు దివంగత మఠాధిపతులు రెండో కుమారుడు, శ్రీ వీరభద్ర స్వాములవారు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుగుణ ఆర్ఓ వాటర్ ప్లాంట్ యాజమాన్యం కొడవటి కంటి గురవయ్య, ఆది జాంబవంతుల అరుంధతి అన్నదాన కమిటీ చైర్మన్, సోమిరెడ్డి పల్లె చలపతి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, నారాయణ, సుగుణ ఆర్ ఓ వాటర్ ప్లాంట్ యాజమాన్యం కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయసాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-మదనపల్లి : నేటి విద్యార్థులు,యువకులు భగత్ సింగ్ ఆశయ సాధన కోసం నిరంతరం పాటు పడాలని నేతలు పిలుపునిచ్చారు.ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ఆద్వర్యంలో స్థానిక ఎస్‌టీయూ భవన్‌లో సీపీఐ నాయకులతో కలిసి భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పీ.మాధవ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్‌లు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ పాత్రను మరువలేమని,యువకులను, శ్రామికుల ను, రైతాంగాన్ని ఏకం చేసి వీరోచిత పోరాటం చేశారన్నారు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదంతో దేశ యువత,విప్లవకారుల గుండెల్లో ఆయన నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. జాతీయ జెండాను తాకడానికి నిరాకరించిన వారు కూడా ఈ రోజు దేశాన్ని గురించి, దేశ భక్తిని గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప, పీ.మనోహర్, సలీమ్ భాష తదితరులు పాల్గొన్నారు.

కుక్కలబెడదపై ఈవో, ఎస్ఐలకు ఫిర్యాదు.

విశాలాంధ్ర-వాల్మీకిపురం:పట్టణంలో వీధికుక్కల బెడద ఎక్కువై పోయిందని, స్టేటు బ్యాంకు వీధిలో మరి ఎక్కువగా శునకాలు ఉండడం, వారింటి వెళ్లే పాదచారులపై దాడికి పాల్పడుతున్నాయని పట్టణానికి చెందిన కొంతమంది యువకులు పంచాయతీ ఈవో రవీంద్రనాథ్, ఎస్సై చంద్రశేఖర్లకు ఆదివారం ఫిర్యాదు చేశారు. పట్టణానికి చెందిన సోము (19) యువకుడిపై శునకాల గుంపు దాడి చేయడంతో రక్తగాయాలతో ఆసుపత్రి పాలయ్యాడు. ఇలా తరచూ ఇలాంటి శునకాల దాడులు జరుగుతున్నాయని, ఇప్పటికైన శునకాల బెడద నుంచి తమను కాపాడాలని యువకులు వాపోయారు.

పంట దిగుబడిపై మహిళా రైతుకు అవార్డు

విశాలాంధ్ర-వాల్మీకిపురం:ఏరువార ఫౌండేషన్ వారు ఏటా పంపిణీ చేసే కిసాన్ మహోత్సవ్- 2025 అవార్డుకు ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి మండలంలోని అయ్యావారిపల్లెకు చెందిన ప్రకృతి వ్యవసాయం సాగు చేసే మహిళా రైతు హేమలత ఎంపికైంది. ఈనెల 27న గంటూరు కేఎల్ యూనవర్శిటీలో జరిగిన కిసాన్ మహోత్సవ్ కార్యక్రమానికి హాజరైన ఏపీ వ్యవసాయ శాఖ జాయింటు సెక్రటరీ మర్రి శ్రీనివాసులురెడ్డి, ఏరువాక ఫౌండేషన్ డైరెక్టర్ రాఘవరావు, గుంటూరు జీడీసీఎంఎస్ చైర్మన్ వడ్డానం హరిబాబు, ఎంఎల్సీ సోమురాజు వీర రాఘవులు చేతుల మీదుగా హేమలత అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతిలో మామిడిపంటలో విశేష దిగుబడులతో పంటను తీసినందుకు గానూ మహిళా రైతు హేమలతకు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.

మిట్స్ ప్రొఫెసర్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు

విశాలాంధ్ర-మదనపల్లె: మిట్స్ యూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా, అసోసియేట్ డీన్ ఆపనిచేస్తున్న శివయ్యకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. 2025 సంవత్సరానికి గానూ స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీ ప్రపంచంలోని టాప్ 2% సైంటిస్టుల జాబితాలో శివయ్యకు గుర్తింపు లభించిందన్నారు. శివయ్యను యూనివర్సిటీ ఫౌండర్, ఛాన్సలర్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, తులసీరామ్ నాయుడు అభినందనలు తెలియజేసారు.

ఆర్ఎస్ఎస్ అజెండా అమలు చేస్తున్న చంద్రబాబు : చింతామోహన్ విమర్శ

విశాలాంధ్ర-మదనపల్లి : రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ అజెండాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని మాజీ పార్లమెంటు సభ్యులు చింతామోహన్ అన్నారు. ఆదివారం రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నుండి ర్యాలీగా బయలుదేరి సుక్కలకు కార్యాలయం చిత్తూర్ బస్టాండ్ టౌన్ బ్యాంక్ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో చింతామోహన్ మాట్లాడుతూ ఆంధ్ర ఆత్మ అభిమానంతో టీడీపీ ఆవిర్భించిందని తెలిపారు. అయితే చంద్రబాబు ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. చంద్రబాబు ఆలోచన విధానం పొరపాటు అన్నారు. ఎస్సీలు కన్నీటితో ఉన్నారన్నారు. రాజ్యాంగాన్ని చదవండి చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ విషయంలో చంద్రబాబు తీసుకున్న నిర్ణయం తొందరపాటు చర్య అని

విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎస్సీలను విడదీసి రోడ్లపైకి వచ్చే విధంగా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర జరుగుతుందన్నారు. తమిళనాడులో కూడా వర్గీకరణ చేయకుండా మూడు శాతం అందంగా రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వానికి రాజకీయ సమాధి ఖాయమని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో .రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేముల సుదర్శన్, మలమహానాడు నాయకులు చంద్ర మల్లెల మోహన్, శేఖర్ బాబు, జిల్లా శివ శంకర్ నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-మదనపల్లె: అన్నమయ్య జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందుకున్న విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జీ.వి. ప్రసాద్, మునిగోటి శ్రీనివాస శర్మలను ఏపీవైఎస్ఆర్‌టీఎఫ్ అసోసియేషన్, మదనపల్లె డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక న్యూలిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో వైఎస్సార్ టియఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు వైయస్సార్ టియఫ్ వ్యవస్థాపక సభ్యులు జి.వి.ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా కృష్ణారెడ్డి సిద్దార్థ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, జ్ఞానోదయ స్కూల్ కరస్పాండెంట్ కామకోటి ప్రసాద్ రావులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మునిగోటి శ్రీనివాస శర్మ, లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ టిఏ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి డి. మోహన్ రెడ్డి, మాజీ ఎమ్.ఈ.ఓ, ఎల్. సుధ, వైఎస్ఆర్ టిఎఫ్ మాజీ అధ్యక్షుడు కె. విష్ణువర్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు. కాంతారావు, నిర్మల, గోపాల్ రెడ్డి, వెంకటరమణ, నారాయణరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మానవత భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, యం. నారాయణరెడ్డి, హైదర్ వల్లి, సి. భాస్కరరెడ్డి,మణికంత వెంకటరమణ లను సత్కరించారు.

సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ హాస్టల్ ఘటనపై విచారణ చేయండి : ఎన్ఎస్‌యూఐ

విశాలాంధ్ర- పీలేరు: పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ హాస్టల్లో చోటుచేసుకున్న ఘటనపై ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ విద్యా ర్థులు చదువుకోవడానికి, తమ భవిష్యత్తు నిర్మించుకోవడానికి ఆశ్రయించే హాస్టల్స్‌లో ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకమన్నారు.ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు విద్యాశాఖ, పోలీస్ శాఖ, సంబంధిత అధికారులు తక్షణమే దర్యాప్తు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల హాస్టల్స్లో కఠిన పర్యవేక్షణ ఉండాలని అమృత్ తేజ విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైతే ఉద్యమాలు, పోరాటాలు చేపడతామని మద్దెల. అమృత్ తేజ హెచ్చరించారు.

మదనపల్లెలో షటిల్ ఆడిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లెలో ఆదివారం ఉదయం జిల్లా ఎస్పి ధీరజ్ కునుబిల్లి, రాజంపేట ఏ ఎస్పీ రామనాథ్ మనోజ్ హెగ్దేలు స్థానికులతో కలిసి షటిల్ ఆడారు. శనివారం రాత్రి ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలి హిల్స్ కు వెళ్లిన ఎస్పీ ఉదయాన్నే మదనపల్లెకు చేరుకున్నారు. స్థానిక బెంగళూరు రోడ్డులోని ఇండియన్ యూనియన్ క్లబ్‌లో స్థానికులతో కలిసి కొంతసేపు సరదాగా షటిల్ ఆడడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. జిల్లా ఎస్పీకి క్రీడల పట్ల మొక్కువ ఉన్నట్లు తెలస్తోంది.

7నుండి ఆశాల ఉద్యమ బాట : గుంటి వేణుగోపాల్

విశాలాంధ్ర-కడప రూరల్ : కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రాక`మునుపు ఎన్నికల ప్రచారంలో ఆశా లకు మెరుగైన వేత నాలు ఇస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా సమితి గౌరవాధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఏఐటియుసి జిల్లా కార్యా లయంలో జిల్లా అధ్యక్షురాలు యు.మరియమ్మ అధ్యక్షతన ఏపీ ఆశా వర్కర్ యూని యన్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహిం చారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటి వేణుగోపాల్ ఎల్ నాగ సుబ్బారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి బాదుల్లా, యు. మరియమ్మ ప్రసంగించారు.సమస్యలు పరిష్కారం కానీ ఎడల జిల్లా కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బాల కుళాయమ్మ, అనసూయ, వరలక్ష్మి, జిల్లా కోశాధికారి అమ్ములు, జిల్లా సహాయ కార్యదర్శి బాల గంగమ్మ, నగర అధ్యక్షులు లక్ష్మీనరసమ్మ, జిల్లా నాయకులు వాహీదా ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

"మానవత్వం" మానవతా ధ్యేయం :ఎల్‌వి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రతి ఒక్కరిపై మానవత్వం చూపడమే మానవతా సేవా సంస్థ ధ్యేయమని ఆ సమస్త మండల నూతన అధ్యక్షుడు ఎల్‌వి సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రామాలయంలో నిర్వహించిన మానవతా సేవా సంస్థ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ నూతన అధ్యక్షుడిగా లేవాకు వెంకటసుబ్బారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా పాత కుంట కార్తీక్ రెడ్డి, ట్రెజరర్‌గా వి నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సదాశివరెడ్డి, అనుబంధ కార్యకర్తగా టిసి చంద్ర యాదవ్, ఈసీ చైతన్య కార్యక్రమాలు అమర్నాథ్ రెడ్డి, ఈ సి విద్య ఏవి గురు ప్రసాద్, ఈసీ వైద్య భరత్ రెడ్డి, ఈసీ ఎమర్జెన్సీ బీసీ చంద్రలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ అందరి సహకారంతో మానవతా విలువలను కాపాడుతూ సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాశ్వత అధ్యక్షుడు జైభారత్ రెడ్డి ఆరబెట్టి శ్రీనివాసరాజు మాజీ అధ్యక్షులు జిఎం భాస్కర్ రెడ్డి ఆవుల బసిరెడ్డి సలహాదారులు బోధన శ్రీనివాసులు ఆకుల ప్రసాద్ బాబు, బిజెపి మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి టీఏ భరత్ రెడ్డి,సురేష్ యాదవ్ ఆర్‌సి కొండ రెడ్డి, పండు భాయ్ పలువురు మానవతా సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి మంజూరులో వివక్ష ఎందుకు?

విశాలాంధ్ర- పీలేరు: ఉపాధి పనుల మంజూరులో అధికారులు ఎందుకు వివక్ష చూపుతున్నారని పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున ప్రశ్నించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ: కేవలం టీడీపీ నాయకుల పనులకు మాత్రమే అనుమతులు ఇచ్చి... మిగిలిన వారికి ఎందుకు ఉపాధి పనులు మంజూరు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ల ఆమోదం లేకుండా పనులు ఎలా మంజూరు చేస్తున్నారని వారు అన్నారు. గత ఐదేళ్లలో అప్పటి ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిల చొరవతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు.ఏకపక్ష నిర్ణయాలలో సహించేది లేదని స్పష్టం చేశారు.

సమాజ హితం కోరే మేటి రచయిత 'ఇమాం సాహెబ్' :డీఆర్ఓ విశ్వేశ్వర నాయుడు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నేటి సమాజానికి అవసరమైన విలువైన అనేక అంశాలను తన 'సూక్తి సుధా లహరి' పుస్తకం ద్వారా అందించిన మేటి రచయిత కే.శే.డి.ఇమాం సాహెబ్ అని వైయస్సార్ కడప డీఆర్ఓ ఎం.విశ్వేశ్వర నాయుడు అన్నారు. కడప ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విశ్రాంత తెలుగు అధ్యాపకులు కీ. శే. డి.ఇమామ్ సాహెబ్ రచించిన 'సూక్తి సుధా లహరి' అనే గ్రంథావిష్కరణ సభ వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో, ఇమామ్‌సాహెబ్ కుమారులు డి.రమేష్ బాబు, డి.రవి కుమార్, కుమార్తె డి.పద్మజల పర్య వేక్షణలో ఆదివారం ఉదయం సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో జరిగింది. విశ్వేశ్వర నాయుడు అతిథులతో, ఇమాం సాహెబ్ కుటుంబ సభ్యులతో కలసి 'సూక్తి సుధా లహరి' పుస్తకాన్ని ఆవిష్కరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇమాం సాహెబ్ వృత్తిరీత్యా అధ్యాపకుడు, సాహిత్యాన్ని బాగా అధ్యయనం చేసినవారు కావడం వల్ల సమాజంలోని వ్యక్తులు ఉన్నత వ్యక్తిత్వాన్ని రూపొందించుకోవ డానికి అవసరమైన పలు విషయాలను సాహిత్యం ఆధారంగా నిక్షిప్తం చేసి గ్రంథాన్ని రాయడం విశేష మన్నారు. సభాధ్యక్షులు, వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఇమాం సాహెబ్ క్రమశిక్షణ, నిబద్ధత కలిగినవారన్నారు. రామా యణం, భారతం, భాగవతాలను చక్కగా అవగతం చేసుకొని 'సూక్తి సుధా లహరి' గ్రంథాన్ని రచించా రంటూ అందులోని కొన్ని పద్యాలను ఉదాహరిం చారు. విశిష్ట అతిథి, ప్రసిద్ధ సైకాలజిస్ట్ డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య మాట్లాడుతూ ఇమాం సాహెబ్ పద్ధతైన మనిషని, ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడే వ్యక్తిత్వం కలవారన్నారు. ఆయన రాసిన గ్రంథం చాలా సమగ్రంగా ఉందని, వ్యక్తిత్వ వికాసానికి అవ సరమైన లక్షణాలను అందులో సాహిత్యంతో సమ్మి ళితం చేసి రూపొందించారన్నారు. పుస్తక సమీక్షకులు, ప్రముఖ సాహితీవేత్త, వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం కార్యదర్శి డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ 'సూక్తి సుధా లహరి' గ్రంథంలో వేదవ్యాసుడు-మహాభారతం, విద్య,ఔన్నత్యం, ధ్యానం, యోగాభ్యాసం, నమ్మకం, సంకల్ప బలం, అపార్థం-అనర్థం మొదలైన 21 వ్యాసాలు ఉన్నాయన్నారు. ఆయా వ్యాసాల్లోని విష యాన్ని పరిచయం చేశారు. ఆయా వ్యాసాల విశిష్ట తను పలు ఉదాహరణలతో వివరించారు. ఆత్మీయ అతిథి, మొల్ల సాహిత్య పీఠం వ్యవస్థాపకులు, కడప జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ విద్వాన్ గానుగపెంట హనుమంతరావు మాట్లా డుతూ ఇమాం సాహెబ్ రాసిన గ్రంథంలో భావిత రాలకు పనికివచ్చే పలు విషయాలు ఉన్నాయని, అందువల్ల ఈ గ్రంథం విద్యార్థులకు పాఠ్యగ్రంథంగా ఉండదగిందన్నారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విశ్రాంత జువాలజీ అధ్యాపకులు డాక్టర్ ఎం.సి.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఇమాం సాహెబ్‌కు, తనకు యాభై సంవత్సరాల అనుబం ధం ఉందన్నారు. ఇమాం సాహెబ్ గతంలో రచించిన 'సూక్తి రత్నావళి' పుస్తకాన్ని తానే ప్రచురిం చానన్నారు. మరో ఆత్మీయ అతిథి, విశ్రాంత తెలుగు అధ్యాపకులు డాక్టర్ కే.వెంకటసుబ్బయ్య మాట్లా డుతూ ఇమాం సాహెబ్‌తో తనకు 1989లో పరి చయం ఏర్పడిందన్నారు. అది మొదలు ఆయనతో చాలా ఆత్మీయత ఏర్పడిందని, తాను ఆయనను అన్నా అని పిలిచేవాడినన్నారు. మరో ఆత్మీయ అతిథి, కడప జిల్లా విశ్రాంత స్టెప్ సీఈవో డాక్టర్ మలిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇమాం సాహెబ్‌కు తాను శిష్యుణ్ణి అయినప్పటికీ తనను ఎంతో అభిమానించేవారని, తాను జిల్లా అధికారిగా, జిల్లా అధికారుల సంఘం క్లబ్ బాధ్యులుగా ఉన్న ప్పుడు ఆయన అందించిన సహకారం మరువ లేనిదన్నారు. ప్రస్తుత గ్రంథాన్ని విద్యార్థులకు పాఠ్య గ్రంథంగా నిర్ణయించడానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. తర్వాత నిర్వాహకులు అతిథులను ఘనంగా సత్కరించారు. వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీమతి భూమి రెడ్డి స్వరూపరాణి సభా సమన్వయం చేశా రు. ఈ కార్యక్రమంలో ఇమాం సాహెబ్ కుటుంబ సభ్యులు, గోవిందరెడ్డి, పుత్తా పుల్లారెడ్డి, శ్యామ సుందర్ రెడ్డి, జానమద్ది విజయ భాస్కర్, రాజారెడ్డి, కొత్తపల్లి రామాంజనేయులు, కొండూరు జనార్ధన రాజు, చెంచిరెడ్డి, సత్యనారాయణ, లక్ష్మణరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలకృష్ణపై వైసీపీ శ్రేణులు ట్రోల్ చేయడం సిగ్గుచేటు

విశాలాంధ్ర-మదనపల్లె : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణపై వైసీపీ శ్రేణులు ట్రోల్ చేయడం సిగ్గుచేటని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపిం చారు. ఆదివారం నిమ్మనపల్లి సర్కిల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమా వేశాలలో మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అప్పట్లో సినీ నిర్మాతలు,హీరోలను తన ఇంటికి పిలిపించి అవమానించారనే విషయాన్ని ప్రస్తావిం చారన్నారు. దీనిపై ఎమ్మెల్యే బాలకృష్ణ కలుగజేసుకుని మాజీ సీఎం జగన్ సైకో అని సంబోధించాడని,ఈ విషయంపై వైసీపీ శ్రేణులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారన్నారు.బాలకృష్ణ వ్యాఖ్యలను అనవసరపు రాద్ధాంతం చేస్తూ ఇందులోకి చిరంజీవిని లాగి కుల రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.టిడిపి రాజంపేట పార్లమెంటరీ మైనార్టీ అధికార ప్రతినిధి అన్వర్ బాషా మాట్లాడుతూ గతంలో అసెంబ్లీ సాక్షిగా నారా భువనేశ్వరిని అసభ్యంగా మాట్లాడినప్పుడు వైసీపీ నాయకులు రాక్షసానందం పొందడం వారి మనస్తత్వానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా వైసీపీ శ్రేణులు బుద్ధి తెచ్చుకుని,ఇటువంటి వ్యాఖ్యలు చేయడం మానుకొని అభివృద్ధికి దోహదపడాలని హితవు పలికారు.

వృత్తి నైపుణ్యాల పై ప్రత్యేక శిక్షణ

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: కస్తూర్బా గాంధీ బాలికల పాఠ శాలలో విద్యార్థినులకు వృత్తి నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.విద్యార్థినులు చదువుతోపాటు భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దుకునేలా శిక్షణ ఇస్తున్నారు. స్వయం ఉపాధికి అవసరమైన వస్త్ర తయారీ రంగంలో శిక్షణ ఇస్తున్నారు.

వీడని వ్యాపారి అదృశ్యం మిస్టరీ

విశాలాంధ్ర- మదనపల్లె :మదనపల్లెలో వ్యాపారి శ్రీకాంత్ అదృశ్యం మిస్టరీ వీడక పోవడంతో ఉత్కంఠ నెలకొంది. పట్టణంలోని చిత్తూరు బస్టాండులో గాయత్రి మెడికల్స్ యజమాని శ్రీకాంత్ శనివారం ఉదయం స్థానిక బెంగళూరు రోడ్డు, చిప్పిలి హంద్రీ-నీవా కాలవ గట్టు పై బైక్ వదిలి అదృశ్యమయ్యాడు. శ్రీకాంత్ నీటిలో పడి పోయాడా..? లేక బైక్‌ను అక్కడ వదలి ఎక్కడికైనా వెళ్లాడా..? అనే అను మానాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీకాంత్ కోసం అగ్నిమాపక అధికారులు, పోలీ సులు హంద్రీనీవా కాలువనీటిలో, పలుచోట్ల గాలిస్తున్నారు. శ్రీకాంత్ ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యుల్లోనూ, పోలీసుల్లోను, పట్టణ ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. శ్రీకాంత్ మొబైల్ సైతం బైకులో ఉండడంతో సెల్‌ఫోన్ నెట్వర్క్ ఆధారంగా కనుక్కోవడం లేదు. ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు గానీ, కుటుంబ సభ్యులకు గాని సమా చారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రోటోకాల్ పాటించకపోతే సహించం :ఎంపీపీ కంభం సతీష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మండలంలోని అధికారులు ప్రోటోకాల్ పాటించకపోతే సహించేది లేదని ఎంపీపీ కంభం సతీష్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ హాలులో ఎంపీపీ కంభం సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పీలేరు మండల సర్వసభ్య సమావేశాన్ని ఇంచార్జి ఎంపిడిఓ రాజేశ్వరి నిర్వహించారు. ఈ సమావేశానికి పీలేరు మండలంలోని ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, సెక్రెటరీలు సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు మండల అభివృద్ధి పై వివరించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు పలు సమస్యలను లేవనెత్తారు.

స్వస్త నారి స్వసక్త పరివార్ అభియాన్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలం తాళ్ల పల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో ఆదివారం స్వస్తనారీ స్వసక్తి అభియాన్ కార్య క్రమం నిర్వ హించారు. ప్రధానమంత్రి మోడీ జన్మదిన పురస్కరిం చుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండవ తారీకు వరకు జిల్లాలో మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్యంగా వుంటే ఆ కుటుంబం అంతా కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమములో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఖాజా మొహిద్దీన్, డాక్టర్ సుభాషిణి, డాక్టర్. వృద్వీ కుమార్ రెడ్డి, డాక్టర్.నిహారిక, డాక్టర్. శాంతి, వె ంకటరత్నం, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ వున్నిసా బేగం, ఫక్రుద్దీన్, సూపర్వై జర్లు అరుణ కుమారి, అంకయ్య, ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వర్ణలత,సుభద్రమ్మ, వంగ సుబ్బా రాయుడు, చాపాటి చిన్న గంగిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ వీరాంజనేయులు, ఆశాలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారి సమావేశం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి మండలంలోని గ్రామాలకు కూడా మానవతా సేవలు విస్తృతంగా విస్తరించాలని నూతన యూనిట్ నిర్ణయించారు. ప్రతి నెల సమావేశం ఒక పంచాయతీలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నెల సమావేశం పాలెం గొల్లపల్లిలో జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కుటుంబం దుఃఖ సమయంలో ఉన్న కుటుంబంలో ఒక కన్నీటి బొట్టునైనా ఆపగలిగే శక్తి మానవత ధర్మానికి ఉందని తెలియజేశారు. అలాగే బాడీ ఫ్రీజర్లు, శాంతి రథం, నైతిక విలువలు, పేద విద్యార్థులకు చేయూత, ఆర్థికంగా చేయూతను తెలియ జేశారు. గ్రామస్తులు కూడా మానవతా సేవలు బాగా ఉపయోగపడుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గ్రామ స్తులు మానవతపై ఆకర్షితులై 20 మంది సభ్యత్వం తీసుకుని భాగస్వాములయ్యారు. మానవత తరపున పాలెం గొల్లపల్లె గ్రామస్తులకు ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం, కన్వీనర్ శివయ్య, కోశాధికారి రవిశంకర్, డైరెక్టర్ శ్రీరాములు, కె.వి రమణ, బోనాల ధనుంజయ, మల్లేష్, నాగరాజు, వెంకట్రాది, చంద్ర, నాగమణి, చిన్న రెడ్డయ్య, సర్పంచ్ రమణయ్య, రామచంద్ర, రమణయ్య, గంగయ్య, కొనయ్య, రామాంజనేయులు, కొండు పాల్గొన్నారు.

భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడు

విశాలాంధ్ర-వేంపల్లి: దేహం కంటే దేశం మిన్న అని భావించి దేశం కోసం ఆత్మ బలిదానం చేసిన గొప్ప దేశ భక్తుడు సర్దార్ భగత్ సింగ్ అని తులసి రెడ్డి కొని యాడారు.భగత్ సింగ్ 118వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఆదివారం వేంపల్లిలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం ప్రతి ఒక్కరికి ,ప్రత్యేకించి యువతకు ఆదర్శం,అనుసరణీయం, స్ఫూర్తిదాయకం, మార్గదర్శకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, చిన్నకోట్ల నాగరాజు, ఐవర్ రమణ, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేకల మృతి బాధాకరం

బ్రహ్మంగారిమఠం మండలం ,వలుగురాళ్లపల్లి గ్రామపంచాయతీలో, జౌకుపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి జాల ప్రసాద్ ,జాల జ్యోతి దంపతుల మేకల దొడ్డిలో కుక్కలు పడి 30 మేకల పీకలు కొరికి చంపడం చాలా బాధాకరమని తులసి రెడ్డి అన్నారు. జాల ప్రసాద్ దంపతులు జీవనోపాధి కోల్పోయారని ,ఆ పేదలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు .

ఉద్యోగులకు త్వరలో ఇంటి స్థలాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉద్యోగులకు త్వరలో ఇంటి స్థలాలు ఇవ్వడానికి కృషి చేస్తున్నా మని ఎన్జీవోస్ నాయకులు అన్నారు. ఆదివారం కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా కడప జిల్లా ఎన్జీవోస్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ కడపలో సర్వ సభ సమావేశం అధ్యక్షులు లెక్కల కొండారెడ్డి, ఆధ్వ ర్యంలో జరిగింది.ముఖ్య అతిథిలుగా ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు వై ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి పి నిత్య పూజ య్య పాల్గొన్నారు. సొసైటీ అధ్యక్షులు కొండారెడ్డి సంఘము అభివృద్ధికి కృషి చేశానని చెపుతూ జమా ఖర్చులు, తెలియజేసారు. సొసైటీకి అందరూ సహకరించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు బి శ్రీని వాసులు మాట్లాడుతూ డైరెక్టర్స్ అందరూ సహ కరించి అభివృద్ధికి తోడుపడాలన్నారు. స్థలం రాని మిగిలిన 200 మంది సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ సహకారంతో ఖచ్చితంగా స్థలం సాధిస్తా మన్నారు,దాదాపు 2000 సభ్యులు స్థలాలు రాలేదని వారికోసం 300 ఎకరాల భూమి చూశామని రాష్ట్ర సంఘం ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపా మని అందరికి ఇంటి స్థలాలు ఇప్పించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పాలక వర్గ డైరెక్టర్స్ వి శ్రీనివాసులు, వెంకటరెడ్డి, చిన్నయ్య, బాల మురళి,రాఘవరెడ్డి, నరసింహ, సుబ్బారెడ్డి, శివశంకరయ్య, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు సహ

అధ్యక్షులు తిమ్మారెడ్డి జిల్లా నాయకులు బాల పుల్లయ్య,పొలిరెడ్డి సిద్దయ్య, రాజశేఖర్, పద్మనాభారావు, లక్ష్మీదేవి, సుహాసిని, నాగార్జున తాలూకా అధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎస్ మునెయ్య, రిటైర్డ్ ఉద్యోగులు, సభ్యులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పెద్దమ్మతల్లి బోనాల ఉత్సవం

విశాలాంధ్ర-లింగాల: నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లింగాల మండల కేంద్రంలోని దిగువలింగాల గ్రామంలో పెద్దమ్మ తల్లికి ఘనంగా బోనాల పూజలు నిర్వహించారు. సంప్రదాయంగా 101 నిండుబిందెల నీళ్లు పోసి, మహిళలు బోనాలు సమర్పించి అమ్మవారిని ప్రార్థించారు.

గాయత్రీ దేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి

విశాలాంధ్ర-నందలూరు: శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వరోజు ఆదివారం గాయత్రీ దేవి అలంకారంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పురోహితులు బండాత్మకూర్ శివ కుమార్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, చండీ పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, ఉపాధ్యక్షులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మహాచండి అవతారంలో అమ్మవారు

విశాలాంధ్ర-కడప: కడప నగరంలోని మృత్యుంజయకుంట రాజుల వీధిలో 7వ రోజు ఆదివారం దుర్గమ్మ అమ్మవారు మహా చండి అమ్మవారు అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. అబ్బరాజు కుటుంబ దంపతులు మదన్‌మోహన్ రాజు, తులసి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, ప్రజలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో మానవతా శాంతిరథం

విశాలాంధ్ర-సుండుపల్లె: దాతల సహకారంతో త్వరలో మండలానికి మానవతా సంస్థ ఆధ్వర్యంలో శాంతిరథం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ సంస్థ జిల్లా ఆర్థిక కార్యదర్శి, ఉపాధ్యాయుడు హరికుమార్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మానవతా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మానవతా సమస్త ఆధ్వర్యంలో చేసే సేవలను, చేసిన సేవలను తెలియపరిచారు. మానవతా సంస్థలో భాగస్వాములుగా అయిన సభ్యులు,నూతన కార్యవర్గంతో వచ్చే ఏడాది నూతన క్యాలెండర్ ప్రచురిస్తున్నట్లు తెలియజేశారు. అలాగే మండలంలో ఆర్థికంగా ఆరోగ్యపరంగా ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్న వారికి సమస్త ద్వారా ఆదుకోవాలని తీర్మానం చేశారు.సమస్త అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు.అక్టోబర్ నెలలో చిన్నపిల్లల వైద్యులు దిలీప్ గుప్తా మండల మానవతా సమస్త తరపున ఉచిత మెడికల్ క్యాంప్, నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇంకెన్నాళ్లు..



- కనిపించని రాజంపేట అభివృద్ధి.!
- ప్రభుత్వాలు మారుతున్నా జిల్లా ప్రగతి నామమాత్రమే..
- పరిశ్రమలు లేక వలసబాట పడుతున్న నిరుద్యోగులు
- రోడ్లు విస్తరణ చేపట్టకపోవడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య
- సీఎం ఇకనైనా ప్రత్యేక దృష్టి సారించేనా..

విశాలాంధ్ర-రాజంపేట: అన్నమయ్య జిల్లా పార్లమెంట్ కేంద్రమైన రాజంపేట నియోజవర్గంలో అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని చెప్పడంలో సందేహం లేదు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నప్పటికీ నియోజకవర్గ రూపురేఖలు మారలేదని ప్రజానీకం ఆరోపిస్తుంది. ఈ ప్రాంతంలో విస్తారంగా వనరులు ఉన్నప్పటికీ, ఆ వనరులను వినియోగించి అభివృద్ధి పథంలో తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారీ పరిశ్రమలు లేక పోవడంతో యువత ఉద్యోగాల కోసం కువైట్, దుబాయ్, సౌదీ అరేబియా వంటి దేశాలకు వెళుతున్నారు. అంతేకాకుండా పట్టణంలో పెరుగుతున్న జనాభాతో పాటు నగర విస్తరణ జరగడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.గత కొన్ని సంవత్సరాలు నుండి రోడ్డు విస్తరణ జరగకపోవడంతో నిత్యం ప్రజలు ట్రాఫిక్ సమస్యతో అల్లాడిపోతున్నారు. ఇందుకు నిదర్శనమే రాజంపేటలో మార్కెట్ నుండి పాత బస్టాండ్ వరకు అక్కడ నుండి ఆర్‌ఎస్ రోడ్డు వరకు నిత్యం ట్రాఫిక్ చక్ర బంధంలో వాహన దారులు, పాదాచార్యులు అల్లాడిపోతున్నారు. ఈ సమస్యపై అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించడం లేదని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం ప్రజలు అనేక సమస్యలతో అల్లాడిపోతుంటే రాజంపేట సూపర్ ఫాస్ట్ అభివృద్ధి ఏ మేరకు చెందిందో పాలకులకే ఎరుక.గత ప్రభుత్వంలో రాజంపేట అభివృద్ధిపై ఆశలు పెట్టుకున్న ప్రజలకు చివరకు నిరాశే మిగిలింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అభివృద్ధి జరుగుతుందని ఆశించిన ప్రజలు నేడు ఎదురు చూడవలసిన పరిస్థితి నెలకొందని చెప్పడంలో సందేహం లేదు. పక్కన ఉన్న నియోజకవర్గాలతో పాటు రాజంపేటపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తులు చేస్తున్నారు.ప్రతి ఎన్నికల్లోనూ నియోజకవర్గ అభివృద్ధిని అన్నిరంగాల్లో చేస్తామని నేతలు ప్రచారాలను గుప్పిస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పరిశ్రమలు లేక యువత వలస బాట..

నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ భూములు విస్తారంగా ఉన్నప్పటికీ ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పరంగా భారీ పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో నిరుద్యోగ సమస్య భారీగా పెరిగిపోయింది. దీంతో చాలామంది నిరుద్యోగులు ఇతర దేశాలు, రాష్ట్రాలకు పరుగులు తీస్తున్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యే అవకాశం ఉంటుంది. పరోక్షంగా కూడా వేలాది మందికి ఉపాధి కలుగుతుందని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నమయ్య జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి, ప్రణాళికలు రూపొందించాలని అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఒకప్పుడు ఎంతోమందికి ఉపాధిని కల్పించిన పరిశ్రమలు నేడు మరుగున పడడంతో నిరుద్యోగ యువతకు శాపంగా మారింది. ప్రధానంగా నందలూరు మండలంలో ఉన్నటువంటి ఆల్విన్ ఫ్యాక్టరీ, రాజంపేట మండలంలో బ్రాహ్మణపల్లి వద్ద ఉన్నటువంటి పాల ఫ్యాక్టరీ, రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి జ్యూస్ ఫ్యాక్టరీ, వీటితోపాటు జిల్లాలో ఉన్నటువంటి కొన్ని ఫ్యాక్టరీలు మూత పడ్డాయి. మూతపడిన పరిశ్రమలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలని వామపక్ష పార్టీలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదు. అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు కంటి తుడుపుగా యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పిస్తున్నప్పటికీ ఏ మాత్రం ఉపయోగం లేదని నిరుద్యోగ యువత అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను దృష్టిలో పెట్టుకొని ప్రతి నియోజకవర్గ కేంద్రంలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం ఇకనైనా రాజంపేట అభివృద్ధిపై దృష్టి సారించేనా..

గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభంజనం సృష్టించి అధికారాన్ని చేపట్టింది. రాష్ట్రంలోనే మొదట గెలిచే సీటు రాజంపేట అయినప్పటికీ కొన్ని అనివార్య కారణాలవల్ల ఓటమిని చవి చూసింది. దీంతో మరోసారి రాజంపేట అభివృద్ధి జరగదని నియోజకవర్గ ప్రజలు నిరాశకు లోనయ్యారు. ఈనెల 1వ తేదీన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు రాజంపేటకు విచ్చేశారు. ప్రజా వేదిక సభలో ప్రజలను ఉద్దేశించి రానున్న మూడు సంవత్సరాలల్లో రాజంపేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిందని, తిరిగి దానికి పునర్నిర్మాణం చేస్తా అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు హామీ ఇవ్వడంతో ప్రజల ఆశలు చిగురిస్తున్నాయి.

సాగునీటి కోసం రైతుల ఎదురుచూపు..

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్మించిన ప్రాజెక్టులు నుండి చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా అన్నమయ్య జిల్లా రాజంపేటలో గత నాలుగు సంవత్సరాల క్రితం కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు ఇప్పటివరకు నిర్మాణం పనులు మొదలు కాకపోవడంతో సాగు రైతులు ఎదురు చూడవలసిన పరిస్థితి నెలకొంది. గత వైసిపి ప్రభుత్వం కాంక్రీట్ నిర్మాణంతో ప్రాజెక్టు చేపడతామని నిధులను కేటాయించి టెండర్లకు ఆహ్వానించింది. తర్వాత ఎలక్షన్ కోడ్ రావడంతో అర్ధాంతరంగా అయిపోయింది. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రానున్న మూడేళ్లలో ప్రాజెక్టు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. ఇటీవల కురిసిన వర్షాలతో ఎగువ ప్రాంతమైన పింఛా ప్రాజెక్ట్ నుండి వర్షపు నీరు చెయ్యేరు నుండి వృధాగా ప్రవహిస్తోంది. తద్వారా రాజంపేట, రైల్వే కోడూరు నియోజవర్గాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

స్వామి వారి తెప్పోత్సవం చూద్దాం రారండి

విశాలాంధ్ర-అట్లూరు: మండలంలోని కొండూరు గ్రామంలో సుమారు 400 ఏళ్ల చరిత్ర గల వేణుగోపాల స్వామి ఆలయంలోస్వామి వారి తెప్పోత్సవం కార్యక్రమం అక్టోబర్ 2 తేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటల నుండి ఘనంగా జరగనుందని శ్రీ వేణు గోపాల స్వామి ఆలయ ధర్మకర్త బోవిల్ల నందగోపాల రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ బోవిల్ల రామకృష్ణారెడ్డిలు తెలిపారు. స్వామివారి తెప్పోత్సవంలో పాల్గొంటే వచ్చే కీడు సైతం దూరమై అంతా శుభం జరుగుతుందన్నారు. ఇలా స్వామివారి తెప్పోత్సవం సందర్భంగా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేశామన్నారు. ధర్మకర్త నందగోపాల్ రెడ్డి స్వామివారి తెప్పోత్సవంలో తాము సైతం పాల్గొనడం తమకు దక్కిన గొప్ప అవకాశం గా భావిస్తున్నామన్నారు. వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య నిర్వహించనున్న తెప్పోత్సవం వైభవంగా సాగనుందన్నారు. ఈ తెప్పోత్సవం నిర్వహణపై ఆలయ కమిటీ చైర్మన్ బోవిల్ల నందగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఎంతో విశిష్టత కలిగిన శ్రీ వేణుగోపాలస్వామి రుక్మిణి సత్యభామ సమేత స్వామివారి తెప్పోత్సవాన్ని దర్శిస్తే చాలు సకల కోరికలు సిద్ధిస్తాయని ఎన్నో ఏళ్లుగా భక్తులకు విశ్వాసం అన్నారు. సుమారు 30 సంవత్సరాల క్రితం ఇదే గ్రామంలో తెప్పోత్సవం ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించామని ఈ సంవత్సరం మరల సుమారు 30 సంవత్సరాల తర్వాత నిర్వహించ బోతున్నామని స్వామివారి తెప్పోత్సవంలో పాల్గొంటే వచ్చే కీడు సైతం దూరమై అంతా శుభం జరుగుతుందన్నారు. ఇలా స్వామివారి తెప్పోత్సవం సందర్భంగా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను సైతం ఏర్పాటుచేశామన్నారు. వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణం, తెప్పోత్సవం జరగనున్న ఎర్ర చెరువు ప్రాంగణం, శ్రీ వీరభద్ర స్వామి ఆలయం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్న పరిసరాలను మరియు పూజారి శ్రీ సత్యనారాయణ శర్మ స్వామి ఆధ్వర్యంలో ధ్వజస్తంభ ఏర్పాట్లు, గ్రామ పెద్దలు రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు పాలకొండు. రాజగోపాల్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు.ఈ తెప్పోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించి జయప్రదం చేయాలన్నారు.

హత్యరాలలో టిడిపి, జనసేన నాయకులకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-రాజంపేట: హత్యరాల దేవస్థానం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆదివారం రుద్రాభిషేకకు రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు, జనసేన పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి హత్యరాల దేవస్థానానికి నూతనంగా ఎన్నికైన చైర్మన్, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి రుద్రాభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వంలో అన్ని విధాల సహకరిస్తానని, స్వామివారికి అనునిత్యం అభిషేకాలు జరపాలని, దేవాలయాన్ని పరిశుభ్రంగా ఉంచి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ఆలయ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నందలూరు అరుంధతివాడలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆదివారం ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి, రాజగోపాల్ రెడ్డి విచ్చేశారు. ఎన్ఎస్ఎస్ కార్యకర్తల పని తీరు ప్రశంసించి ఇద్దరు ఉత్తమ కార్య కర్తలకు నగదు బహుమతి అందించారు. ఎన్ ఎస్ ఎస్ కార్యకర్తలు సేవలో ముందు వుంటారని జీవన నైపుణ్యాలు, విలువలు పెంపొందించుకొంటారని తెలిపారు. ఎన్ఎస్ఎస్ పి.వో.డా. నీల వేణి మాట్లాడుతూ సమాజం నుండి కార్య కర్తలు చాలా నేర్చుకొంటారని , విద్యలో ఇలాంటి సేవా కార్యక్రమాలు అంతర్భాగమని తెలిపారు. కార్యకర్తలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, శివశంకర్, నాగరాజ రాజమ్మ స్థానికులు పాల్గొన్నారు. ఓటు గురించి, ఓటర్ల చైతన్యం గురించి ర్యాలీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.